




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 233, పేజీలు - 09

బుధవారం, నవంబర్ 29, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati







# ఎస్టేట్ గ'లీజు' దందా

## సికింద్రాబాద్‌లో 10వేల కోట్ల రెవెన్యూ ఎస్టేట్ భూముల కుంభకోణం




**- ప్రభుత్వం ఆ భూములను ఎందుకు స్వాధీనం చేసుకోదు**

**- ఆ భూమి నిరుపేదలకు ఇవ్వాలి**

**- రెన్యూవల్ చేయని ఎస్టేట్ భూములకు లెక్కలు ఎక్కడ.?**

**- లేకపోతే ఉద్యమం -సామాజిక కార్యకర్తలు**

ఈ గ'లీజు' వ్యవహారం వెనుక ఉన్న బడాబాబుల చీకటి దందాలకు గత ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించింది. ఎందుకంటే ఆ స్థలాలను కబ్జా చేయాలని నాలుగు నియోజకవర్గాలకు చెందిన నాయకులు అనుకోవటమే.! ఈ భూములు స్వాధీనం చేసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. అయినా అధికారులు మౌనమే.! ఆ తర్వాత అందుకు సంబంధించి పోరాటం చేస్తున్న సామాజిక కార్యకర్తలు ప్రధానమంత్రి, రాష్ట్రపతి, సి.బి.ఐ, ఈడీ సంస్థలకు ఫిర్యాదు. వారు విచారణ అన్నారు. దొందూ దొందే కదా..! ఎస్టేట్ లీజు భూముల అన్యాక్రాంతంపై

'ప్రముఖ పరిశోధన పాత్రికేయులు అనంచిన్ని వెంకటేశ్వరరావు'
అందిస్తున్న ప్రత్యేక పరిశోధనాత్మక కథనం.

### ఒక పూర్తి వివరాలలోకి వెళ్తే..

'టౌన్ ఇంప్రూమెంట్ ట్రస్ట్' కింద మొత్తం 6,125 లీజు స్థలాలు ఉన్నాయి. ఈ స్థలాలు బ్రిటిష్ వారు వారికి పాలనకు సరిపోయేంత భూములను ఉంచుకున్నారు, మిగులు భూమిని పట్టణ అభివృద్ధితో పాటు ప్రభుత్వ ఖజానాకు లబ్దితో పాటు కొంతమందికి ఉపాధి అవకాశం కలుగుతుందన్న ఉద్దేశ్యంతో 'కమర్షియల్ అండ్ రెసిడెన్షియల్ డెవలప్మెంట్' కింద లీజుకం ఇచ్చారు. నాడు ఈ ఎస్టీ టీ బీజు స్థలాల పర్యవేక్షణ మొత్తం మిల్టీ ఎస్టీల్ ఆఫీసర్ చూస్తుండేవాడు ఎస్టీ లీజు ప్రావస్టీ స్థలం మొత్తం విస్తీర్ణం సుమారు రెండు వందల ఎకరాల స్థలం ఉండేది. 1945 సంవత్సరంలో రెండెన్షన్ అగ్రిమెంట్ ప్రకారంహైదరాబాద్ సంస్థానం వారుఈభూములనువారి పర్యవేక్షణలో తీసుకోవడం జరిగింది.

### స్వాతంత్ర్యం తర్వాత..:

ఈ యొక్క ఎస్టేట్ లీజు స్థలాలను స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, హౌసింగ్ బోర్డ్ వారికి బదిలీ చేశారు. ఈ హౌసింగ్ బోర్డ్ వారి పర్యవేక్షణ నుండి ఎస్టేట్ లీజు స్థలాలు 1967 సంవత్సరంలో భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయానికి బదిలీ చేశారు. నాటి నుండి భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కార్యలయ పరిధిలో ఉన్న ఈ స్థలాలకు 1989 సంవత్సరం వరకు కలెక్టర్, జాయిట్ కలెక్టర్, ఎస్టేట్ ఆఫీసర్ల పర్యవేక్షణలో ఉండేది. దీని తరువాత కాల క్రమేణా జాయింట్ కలెక్టర్, ఎస్టీటీ ఆఫీసర్ పరివేక్షణ చేస్తూ ఏదైనా ఉంటే భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయానికి ఇస్తుండేవారు.

### ప్రభుత్వం మొదటిసారి జారీ చేసిన ఉత్తర్వులు..

1989 సంవత్సరంలో జి.ఓ.ఎమ్.ఎస్ నెం.109 రెవిన్యూ 'క్యూ' డిపార్ట్మెంట్ తేది 04-02-1989 ప్రకారం కాలం చెల్లిన వీజు అగ్రిమెంట్ భూములను నోటీసులు జారీ చేసి, ప్రభుత్వం స్వాధీన పరుసుకోవాలని అదేశాలు జారీ చేశారు. ఆ సమయాల్లో ఉన్న అధికారులు ఈ ఆదేశాలను ఖాతరు చేయకుండా నిర్లక్ష్యం వహించారు. ఎస్టేట్ లీజుదారులు ప్రభుత్వ ఖజానాకు యదేచ్ఛగా ప్రభుత్వ భూములలో కోట్లు దండుకుంటూ యధేచ్ఛగా వారి వ్యాపారాలను కొనసాగిస్తూ డబ్బులు సంపాదించుకున్నారు. నాడు ప్రభుత్వ జారీచేసిన ఉత్తర్వులను అమలు చేయడంలో అటు అధికారులు ఇటు ప్రభుత్వం విఫలమయ్యారు.

### రెండవ జీవో..

1994 రెండవసారి జీవో ఎంఎస్ నెంబర్ 816 రెవిన్యూ 09-08-1994 ఎస్టేట్‌భూములు తీసుకున్న లబ్దిదారులు ఎస్టేట్ లీజు నిబంధనలు ఉల్లంఘించకుండా ఉన్న వారికి ఫ్రీ హెల్డ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. కొంతమంది లీజు దారులు సద్వినియోగం చేసుకొని రెగ్యులరైజ్ చేసుకున్నారు.

### ఇక కథ మొదలైంది..

కొంతమంది ఎస్టిల్ లీజ్ దారులు ప్రభుత్వ ఉత్తర్వులను పట్టించుకో కుండా, నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి దరఖాస్తు చేసుకోలేదు. ఇలా దరఖాస్తు చేసుకోకుండా లీజ్ కాలపరిమితి అయిపోయిన వారి దగ్గర నుండి ప్రభుత్వ ఎస్టీట్ లీజు భూములను అధికారులు స్వాధీన పరుచుకోవాలి. కానీ నాటి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా ప్రభుత్వ, ఉత్తర్వులను పక్కన పెట్టి వారితో లోహణకారి ఒప్పందం. కుదుచ్చుకొని ప్రేక్షక పాత్ర వహించారు.

### 2002లో మరొక జీవో..

2002లో మరొ జీవో ఎమ్మెస్ నంబర్ 832 రెవెన్యూ ఏ ఎన్ ఎస్ ఎస్ ఎన్ తేదీ 01-11-2002 ప్రకారం ఎస్టేట్ లీజు భూములు తీసుకుని
లబ్ధిదారులు రెన్యువల్ చేసుకుని... వారి ఎస్టేట్ లీజు కాలపరిమితి అయిపోయిన వారిని గుర్తించి నోటీసులు జారీ చేసి స్వాధీన పర్చుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నాటి అధికారులు ఈ ఆదేశాలను ఖాతరు చేయకుండాగా 'లోపాయకారి ఒప్పందం'తో లీజు లబ్ధిదారుల నుండి సదరు అధికారులు డబ్బులు తీసుకొని, ఇష్టారీతిలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారు.

### మళ్ళీ మరో జీఓ..

2003లో లీజ్ లబ్దిదారులకు అవకాశం కల్పిస్తూ మరొక జి.ఓ.యం.ఎస్ నెం. 1239 రెవిన్యూ తేది : 03-12-2003 ప్రకారం నిబంధనల ప్రకారం ఉన్న ఎస్టేట్ లీజు లబ్దిదారులకు ఫ్రీ హెల్డ్ చేయుటకు మరొక ఆవకాశం ప్రభుత్వం కల్పించింది. లీజు భూముల లబ్ది దారులు కొంతమంది దరఖాస్తు చేసుకొని, ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఎస్టేట్ లీజ్ కాల పరిమితి అయిపోయిన వారి నుండి భూములను స్వాధీన పరుచుకోక అధికారులు అవినీతికి పాల్పడుతూ యథేచ్ఛగా జీవో లను, నిబంధనలను గాలికొదిలేశారు.

### 2005లో మరొక జి.ఓ..

జి.ఓ.యం.ఎస్.నెం.1607 రెవిన్యూ తేది :30-08-2005 ప్రకారం నిబంధనల ప్రకారం ఉన్న ఎస్టేట్ లీజు లబ్దిదారులకు ఫ్రీ హెల్డ్ చేయుటకు మరొక అవకాశం ప్రభుత్వం కల్పించింది. ఎస్టేట్ లీజు భూముల లబ్ది దారులు కొంతమంది దరఖాస్తు చేసుకొని యొక్క అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఎస్టీట్ లీజు కాలపరిమితి అయిపోయిన వారి నుండి భూములను అధికారులు స్వాధీనం చేసుకోలేదు. అవినీతికి పాల్పడుతూ యథేచ్ఛగా ఎస్టేట్ లీజు కాలపరిమితి అయిపోయిన భూములను అధికారుల సొంత నిర్ణయాలతో రెన్యువల్ చేశారు. (అధికారులు జేబులు నిండాయనే ఆరోపణలు ఉన్నాయి.)

### 2006లో మరొ జి.ఓ..

అన్యాక్రాంతం అవుతున్న లీజు భూములను కాపాడుటకు నోటీసులిచ్చి స్వాధీన పర్చుకోవాలంటూ 2006లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 177 రెవెన్యూ 15-02- 2006 ప్రకారం లీజు భూములు కాల పరిమితి అయిపోయి.. లీజు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వ్యక్తులకు, డిఫాల్టర్లపై చర్యలు తీసుకోవాలి. ఎస్టేట్ లీజు భూములను స్వాధీన పర్చుకోవాల్సింది పోయి, అవినీతి అక్రమార్జనే ధ్యేయంగా వనిచేస్తున్న అధికారులు అవినీతి కూపంలోకి కూరుకుపోయి లీజీ కాల పరిమితి అయిపోయిన వారి దగ్గర లక్షల రూపాయలు దండుకొని స్వంత నిర్ణయాలతో రెన్యూవల్ చేసి, ప్రభుత్వం భూములను అప్పనంగా ఆస్వాదిస్తూ వారి కడుపులు నింపుకుంటున్న వ్యక్తులకు కొమ్ముకాస్తు అక్రమాలకు తెర లేపుతూ జి.ఓ. లను పక్కన పెట్టి స్వంత నిర్ణయాలు తీసుకుంటూ.. వందల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు కిరాయిల రూపంలో రావాల్సిన డబ్బు రాకుండా నష్టానికి కారణం అయ్యారు. అధికారులు చేసిన ఈ ఆక్రమ కార్యకలాపాలపై సి.బి.ఐ విచారణ జరిపితే వాస్తవాలు బట్టబయలు అవుతాయి.

### 6125 లీజు ప్రాపర్టీలో ప్రస్తుతం 824..

ఇందులో 577 ఎస్టేట్ లీజు భూములు లీజు కాల పరిమితి అయిపోయాయి. ప్రస్తుతం 247 ఎస్టేటు లీజు భూములలో కొంతమంది డిఫాల్టర్లు, కొంతమంది వేరే వారికి అమ్మారు. సుమారు ఇరవై ఐదు వందల కోట్లు విలువచేసే ఈ లీజు భూములపై బడా నాయకుల కన్ను పడి, బినామీల పేరుతో లీజు లబ్ధిదారులకు కొంత సొమ్ము ముట్టచెప్పు అక్కడి నుండి ఫీజు లబ్దిదారులను ఖాళీ చేపిస్తున్నారు. అంతటితో అగకుండా ఈ లీజు భూములలో ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా. బహుళ అంతస్తుల భవనాలను, మడిగలను (షాప్స్) నిర్మించి కోట్ల రూపాలయకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. వందల కోట్ల రూపాయల విలువైన ఈ భూములపై బడా నాయుకులు తమ బినామీల పేరుతో రేగ్యులరైజ్ అంటూ డ్రామాలకు తెర లేపారు.

### ఇవిగో ఆధారాలు:

సికింద్రాబాద్ లో ఉన్న ఎస్టేట్ స్థలాలు అయిన సిటీ లైట్ హొటల్ కూలి సుమారు 22 మంది మృత్యువాత పడ్డారు. ఈ విషయం కోర్టులో కేసు నడుస్తున్నా.. ఎటువంటి అనుమతులు లేకుండానే ఓ అధికార పార్టీకి చెందిన ఒక్క మంత్రి యథేచ్ఛగా బిల్డింగ్, మడిగెలను (షాప్స్) కట్టించి అమ్మారని స్థానిక ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అంతే కాకుండా ట్రాఫిక్ పోలిస్ స్టేషన్ సమీపంలో ఉన్న యం.సుశీల పేరుతో ఉన్న ఇంటి 5-2-345 గల ఇల్లు ఓ మంత్రి బినామీ పేరుతో తీసుకున్నారని తెలిసింది. దీనిని ప్రభుత్వ అనుమతి లేకుండా కూల్చి నూతన నిర్మాణానికి తెరలేపారు.

### ఈడి, సిబిఐ, పీఎంఓ రంగప్రవేశం

హైదరాబాద్ లో జరుగుతున్న ఎస్టేట్ భూముల కుంభకోణంలో ఈడి, సిబిఐ, పీఎంఓ కార్యాలయం నిశితంగా పరిశీలిస్తున్నాయి. వీటిపై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ కు చెందిన కొంతమంది ఫిర్యాదు చేసిన నేపథ్యంలో అసలు ఈ రెవిన్యూ ఎస్టేట్ భూములకు ఏ రాజకీయ నాయకుడు పెట్టుబడి పెడుతున్నాడని ఇన్ని కోట్ల వ్యవహార ఎలా సాగుతుందని పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి ఇందుకు సంబంధించిన వారిపై కట్టిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల తర్వాత సిబిఐ, ఈడి దర్యాప్తు చేస్తాయని సమాచారం. నగరానికి చెందిన కొంతమంది రాజకీయ నాయకులు ఎస్టేట్ భూములనుఅధికారులతోకుమ్మక్కైఅక్రమ మార్గంలో కన్వెన్సీ డిడి చేపించుకోవడం కోసమేరుపు.

## మీడియా, సోషల్ మీడియాలో ప్రచారం నిషేధం

### - సీఈసీ వికాస్ రాజ్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ముగిసింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సాయంత్రం ఐదు గంటల వరకు హొరెత్తిన మైకులు ఒక్కసారిగా మూగబోయాయి. ఇక అప్పటి నుంచి పోలింగ్ కొనసాగే వరకు సైలెంట్ పిరియడ్ కొనసాగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారం ముగియడంతో, ఎన్నికల ప్రచారానికి వివిధ ప్రాంతాల నుంచి వివిధ నియోజకవర్గాలకు వచ్చిన ఇతర ప్రాంతాల నేతలు ఆయా ప్రాంతాలను వదిలి వెళ్లిపోవాలని ఈసీ సూచించారు. టీవీలు, రేడియోలు, కేబుల్ నెట్వర్క్ లలో ప్రచారం నిషిద్ధమని, ఎవరూ ఎన్నికల ప్రచారానికి పాల్పడవద్దని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలిపారు. పోలింగ్ ముగిసిన అరగంట తర్వాత వరకు కూడా ఎగ్జిట్ పోల్స్ నిషేధం అని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ఎన్నికల ప్రచారం చేయొద్దని, సోషల్ మీడియాలో ఎన్నికల ప్రచారం నిషేధం అని పేర్కొన్న ఆయన, ఎవరైనా ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతి పొందిన ప్రకటనలకు ప్రింట్ మీడియాలో అవకాశం కల్పించామని పేర్కొన్నారు. సైలెన్స్ పిరియడ్ లో ఫలితాలను ప్రభావితం చేసే




వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల సర్వే వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధం అన్నారు. ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ వెల్లడించారు. ఓటర్ స్లిప్ లపై పార్టీల గుర్తులు ఉండకూడదని ఆయన పేర్కొన్నారు. భారీ భద్రత మధ్య, కట్టుదిట్టంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని, అందుకు ప్రజలు కూడా సహకరించాలని ఆయన తెలిపారు.

### పోలింగ్ రోజు సెలవు ఇవ్వని కంపెనీలపై చట్ట ప్రకారం చర్యలు

6లో ▶

ఇప్పడి వారికి ఒక లెక్క..

## ఇప్పుడో లెక్క

### - తెలంగాణలో ముగిసిన ప్రచారం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో మరో కీలక ఘట్టం ముగిసింది. మంగళవారం సాయంత్రం 5 గంటలకు ప్రచారానికి తెరపడింది. నెల రోజుల పాటు ప్రచారంతో హొరెత్తిన వీధులు నిశబ్దంగా మారిపోయాయి. తెలంగాణ ఓటర్లు గురువారం ఓటు వేయడానికి సిద్ధమయ్యారు. నవంబర్ 30న పోలింగ్ జరగనుంది. 119 నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుండగా 13 నియోజకవర్గాల్లో సాయంత్రం నాలుగు గంటలకే పోలింగ్ ముగియనుంది. సిర్పూర్, బెల్లంపల్లి, చెన్నూర్, మంచిర్యాల, ఆసిఫాబాద్, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలంలో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగియనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేసింది. భద్రత పరంగా కూడా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. డిసెంబర్ 3న తెలంగాణ ఎన్నికల ఫలితాలు రానున్నాయి.

### హొరాహొరీగా ప్రచారం

తెలంగాణ ఎన్నికల ప్రచారం హొరాహొరీగా

6లో ▶

# ఉత్తర కాశీ టన్నెల్ రెస్క్యూ సక్సెస్

## - 41 మంది కూలీలు క్షేమంగా బయటికి - 17 రోజులుగా లోపలే ఉన్న వైనం



**డెహ్రాడూన్ (ప్రశ్న న్యూస్)** ఉత్తరాఖండ్ లోని ఉత్తరకాశీలోని సిల్క్యారా సొరంగంలో చిక్కుకుని 17 రోజులుగా నరకయాతన పడ్డ 41 మంది కార్మికులు కొద్దిసేపటి క్రితం క్షేమంగా బయటికి వచ్చారు. 17 రోజులుగా తీవ్రంగా శ్రమించిన సహాయ బృందాలు వారిని సురక్షితంగా బయటికి తెచ్చాయి. దీంతో క్షేమంగా బయటికి వచ్చిన 41 మందిని ప్రధాని మోడీ సహా పలువురు అభినందిస్తున్నారు. వీరికి అత్యవసర చికిత్స అందించి కుటుంబాలకు అప్పగించనున్నారు. ఉత్తరాఖండ్‌లోని సిల్క్యారాలోని సొరంగంలో భూగర్భంలో చిక్కుకున్న మొత్తం 41 మందిని రక్షించారు. 17 రోజుల పాటు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ తో పాటు పలువురు విదేశీ నిపుణులు, యంత్రాలు తీవ్రంగా శ్రమించి వీరిని బయటికి తెచ్చాయి. పలు పద్ధతుల్లో సొరంగంలో రంధ్రాలు చేసి వీరిని రక్షించారు. ఇందుకోసం దేశ, విదేశీ ఏజెన్సీలు చాలా కష్టపడ్డాయి. అత్యాధునిక సాంకేతిక యంత్రాలు అగర్స్ తర్వాత ఉపయోగించిన మైనింగ్ టెక్నిక్ దాదాపు 60 మీటర్ల రాతి గుండా డ్రిల్ చేయడంలో విఫలమైంది. దీంతో వారు చనిపోతారనే ఆందోళన వ్యక్తమైంది.ఈ సమయంలో ఉష్ణోగ్రత దాదాపు 14 డిగ్రీల సెల్సియస్ ఉన్న ఉపరితల పరిస్థితులకు ప్రతి కార్మికుడు తిరిగి అలవాటు పడేందుకు వెలికితీత ప్రక్రియకు కొంత సమయం పట్టింది. కార్మికులను ప్రత్యేక స్ట్రెచర్లపై బయటకు తీసుకు వచ్చారు. కొండపైకి వేసిన రంధ్రాల్లోకి చొప్పించబడిన రెండు మీటర్ల వెడల్పు గల పైపును మానవీయంగా క్రిందికి దించారు. చిక్కుకున్న వ్యక్తుల పరిస్థితిని అంచనా వేయడానికి మరియు రెస్క్యూ ప్రోటోకాల్‌ల ద్వారా వారికి మార్గనిర్దేశం చేసేందుకు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బంది మొదట పైపులోకి దిగారు. ప్రతి కార్మికుడిని స్ట్రెచర్‌కు కట్టేశారు. అక్కడి నుంచి లాగుతూ పైకి తెచ్చారు.సొరంగంలో చిక్కుకున్న కార్మికులు, వారి కుటుంబాల ధైర్యం, సహనాన్ని, సహాయక సిబ్బంది ధైర్యాన్ని, దృఢనిశ్చయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసించారు. ఈ మేరకు ఓ ట్వీట్ చేశారు. "ఉత్తరకాశీలో మా కార్మిక సోదరుల రెస్క్యూ ఆపరేషన్ విజయవంతం కావడం ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురిచేస్తోంది. సొరంగంలో చిక్కుకున్న వారికి నేను చెప్పాలనుకుంటున్నాను, మీ ధైర్యం మరియు సహనం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిని కలిగిస్తుంది. మీ అందరికీ మంచి ఆరోగ్యం చేకూరాలని కోరుకుంటున్నాను. ఇది విషయం. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత, మా స్నేహితులు ఇప్పుడు వారి ప్రియమైన వారిని కలుసుకున్నందుకు చాలా సంతృప్తిగా ఉంది. ఈ సవాలు సమయంలో ఈ కుటుంబాలు చూపించిన సహనం మరియు ధైర్యాన్ని తగినంతగా ప్రశంసించలేము, "అని మోడీ ఎక్స్ లో పోస్ట్ చేసారు.

# రూ.3099 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్లు

## - వర్చువల్‌గా 12 ప్రారంభం - ప్రజలకు అంకితమిచ్చిన సీఎం జగన్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** విద్యుత్ సబ్‌స్టేషన్లు లేక ఇబ్బంది పడుతున్న వారికి కష్టాలు తీరనున్నాయని సీఎం జగన్ ప్రకటించారు. 12 సబ్ స్టేషన్లను ప్రారంభించిన సీఎం జగన్ వాటిని స్థానికులకే అంకితం చేస్తున్నామని ప్రకటించారు. రైతులకు 9 గంటల విద్యుత్ పగటి పూటే ఇవ్వాలని అధికారంలోకి రాగానే నిర్ణయించామని గుర్తు చేశారు. రాష్ట్ర విద్యుత్ రంగ చరిత్రలో తొలిసారిగా ఒకేసారి 28 సబ్ స్టేషన్లకు ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్ శ్రీకారం చుట్టింది. సీఎం జగన్ వర్చువల్ విధానంలో 16 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన, 12 సబ్‌స్టేషన్ల ప్రారంభోత్సవాలు చేశారు. 14 జిల్లాల్లో విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతం అవుతోందని సీఎం జగన్ తెలిపారు. 28 సబ్ స్టేషన్లలో కొన్నింటిని ప్రారంభించాం, కొన్నింటి పనులు ప్రారంభిస్తాం. గోదావరి ముంపు ప్రాంతాల్లో చింతూరు, వీఆర్‌పురం, ఎటపాక తదితర ప్రాంతాల్లో ఇటీవలే తిరిగినప్పుడు సబ్‌స్టేషన్లే లేకపోవడంవల్ల ఇబ్బందులు వస్తున్నాయని అక్కడి వారు చెప్పారు. ఆ సమస్యను పరిష్కరిస్తూ అక్కడ సబ్‌స్టేషన్లను ప్రారంభిస్తూ అక్కడి ప్రజలకు అంకితం చేస్తున్నామని తెలిపారు. 12 సబ్‌స్టేషన్లను ఇవాళ ప్రారంభిస్తున్నాం, 16 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు.ట్రాన్స్‌మిషన్ కెపాసిటీని విస్తరించుకుంటూ, నాణ్యమైన విద్యుత్ ప్రతి గ్రామానికి ప్రతిరైతుకు ఇచ్చే వ్యవస్థను క్రియేట్ చేస్తున్నామని జగన్ తెలిపారు. రైతులకు 9 గంటలపాటు పగటిపూటే ఉచిత విద్యుత్ ఇవ్వాలన్న ఉద్దేశంతో అధికారంలోకి వచ్చిన తొలిరోజుల్లోనే విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతానికి శ్రీకారం చుట్టాం. రూ.1700 కోట్ల తో ఫీడర్లను ఏర్పాటుచేసి రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్నాం. ఉచిత విద్యుత్‌ను స్థిరంగా ఇవ్వడానికి రూ.2.4లకే యూనిట్ ధరతో సెకీతో ఒప్పందం చేసుకున్నాం. మరో 25 సంవత్సరాలపాటు రైతులకు ఎలాంటి ఢోకా లేకుండా ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దీనివల్లరాష్ట్ర ప్రభుత్వంపై భారం తగ్గుతుందని సీఎం వివరించారు. దాదాపు రూ.3099 కోట్లు సబ్‌స్టేషన్లకోసం ఖర్చుచేస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. రూ. 3400 కోట్లతో 850 మెగావాట్ల సోలార్ పవర్‌కు శ్రీకారం చుడుతున్నామన్నారు. 6500 కోట్ల పెట్టుబడి పెడుతున్నాం. 8 సబ్ స్టేషన్లలో 200 మందికి ఉద్యోగావకాశాలు వస్తున్నాయి. 850 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు వల్ల 1700 ఉద్యోగాలు వస్తున్నాయి. హెచ్‌పీసీఎల్‌తో రూ.10 వేల కోట్ల పెట్టుబడికి ఒప్పందం పెడుతున్నాం. సోలార్,విండ్, పీఎస్పీ, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను వీరు పెడుతున్నారు. దాదాపుగా 1500 మందికి ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వస్తాయి. కాలుష్యరహిత విద్యుత్ రాష్ట్రానికి మేలు చేస్తుంది. పలు విద్యు త్ ప్రాజెక్టులను ఈరోజు ఇక్కడి నుంచి ప్రారంభిస్తూ.. ఈ రంగంలో మరింత అభివృద్ధి సాధించే దిశలో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు.

# కరీంనగర్‌లో ఓటుకు రూ.10 వేలు పంచిన బీఆర్ఎస్

## - ఆధారాలు చూపించిన బండి సంజయ్



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ నియోజకవర్గంలో పోలీసులు సైతం ఓటర్లకు నగదు పంపిణీ చేశారని ఎంపీ, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. బండి సంజయ్ అనే వ్యక్తిని ఓడించడం కుదరక, బీఆర్ఎస్ కార్యకర్తలు, పోలీసులతో ఒక్కో ఓటరుకు రూ.10 వేలు పంపిణీ చేశారని సీఎం కేసీఆర్ పై మండిపడ్డారు. పోలీసులకు సమాచారం అందించినా నగదు పంపిణీ దాదాపు నాలుగు గంటలు కొనసాగిందన్నారు. ప్రజాస్వామ్యం అంటే ఇదేనా, ఓటర్లకు డబ్బులు పంచి నెగ్గడమే సీఎం కేసీఆర్ కు తెలిసిన రాజకీయమా అని ప్రశ్నించారు. బీజేపీ శ్రేణులు బీఆర్ఎస్ కార్యకర్తల నుంచి తీసుకున్న ఓటర్ల జాబితా పేపర్ తీసుకుని పరిశీలించి, నగదు పంపిణీ చేసిన వారికి పెయిడ్ అని టెక్ పెట్టారని సంచలన విషయాలు వెల్లడించారు. ఓటర్ల జాబితాలో కొందరి పేర్లకు డబుల్ పెయిడ్ అని సైతం రాసి ఉందంటూ మీడియాకు పలు విషయాలు వెల్లడించారు. కరీంనగర్ నియోజకవర్గం కొత్తపల్లిలో మంగళవారం రాత్రి ఉద్రిక్తత చోటుచేసుకుంది. బీఆర్ఎస్ నేతలు డబ్బులు పంచుతున్నారనే సమాచారంతో బీజేపీ నేత, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కొత్తపల్లికి చేరుకున్నారు. బీఆర్ఎస్ నేతలు ఓటర్ల స్లిప్పుల్లో డబ్బులు పంచుతుండగా అడ్డుకున్నామని బీజేపీ శ్రేణులు చెబుతున్నాయి. తమను అడ్డుకున్న బీజేపీ శ్రేణులతో బీఆర్ఎస్ కార్యకర్తలు గొడవకు దిగారు. వాగ్వాదం ముదిరి రెండు పార్టీల కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకున్నట్లు తెలుస్తోంది. అంత డైరెక్టుగా డబ్బులు పంచుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలను బీజేపీ శ్రేణులు పట్టుకున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని బండి సంజయ్ వాపోయారు. ఇంత బాహాటంగా డబ్బులు పంచుతుంటే ఏం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తలతో కలసి బండి సంజయ్ అక్కడ ధర్నాకు దిగారు. బండి ఆందోళనకు దిగడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది సమాచారం తెలుసుకున్న బీజేపీ శ్రేణులు కొత్తపల్లికి భారీ సంఖ్యలో చేరుకుంటున్నారు. ఆరోపణలు, విమర్శలతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం కనిపించింది. పోలీసుల రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తల తీరుపై బీజేపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో నిస్సిగ్గుగా ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ నేతలు డబ్బులు పంచుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తపల్లిలో తనను కలిసిన మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. తాను పోలింగ్ ప్రచారం ముగిశాక మా స్థానిక నాయకుడు వాసాల రమేశ్ నివాసానికి టీ తాగేందుకు వెళ్లిన అక్కడికి వెళ్లాక మా కార్యకర్తలు బీఆర్ఎస్ నేతలు కొత్తపల్లిలో డబ్బులు పంచుతున్నారని సమాచారం ఇచ్చారు. దాదాపు 3 గంటల నుండి అడ్డగోలుగా డబ్బులు పంచుతుంటే మా కార్యకర్తలు అడ్డుకుంటే మా వాళ్లపై దాడులు చేస్తున్నారంటూ మండిపడ్డారు. నిస్సిగ్గుగా ఓటర్ లిస్టు పట్టుకుని ఒక్కొక్కరికి రూ.10 వేలు ఇస్తూ డబ్బులు ఇచ్చిన తరువాత ఆ లిస్ట్ పై పెయిడ్ అని రాసుకుంటూ ఇంటింటికీ తిరుగుతున్నా పోలీసులు ఎందుకు పట్టించుకోవడం లేదు? అని ప్రశ్నించారు. పెట్రోలింగ్ వెహికల్స్ ఏమయ్యాయి. పోలీసులు బీఆర్ఎస్ తొత్తులుగా మారుతున్నారా అని నిలదీశారు. కరీంనగర్ రూరల్ లో కొందరు పోలీసులే డబ్బులు పంచుతున్నరు అని ఆరోపించారు. తాను వచ్చి గంటసేపు అయినా ఇంకా ఎక్కడ చూసినా డబ్బులు పంచుతున్నారు. దాదాపు రూ. 5 కోట్లు డబ్బులు పంచుతున్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ పూర్తి నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నప్పటికీ కిందిస్థాయి సిబ్బంది మాత్రం బీఆర్ఎస్ తొత్తులుగా మారారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా కొందరు పోలీసులు వ్యవహరిస్తున్నారని నేడు బీజేపీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని బండి సంజయ్ సూచించారు. ఎవరూ నిద్రపోవద్దని, కంటి మీద కునుకు లేకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. నేడు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు పట్టించుకోకుంటే మీరే పెట్రోలింగ్ చేయండి అని సూచించారు. ప్రతి కార్యకర్త పోలీసులా మారాలని, బీఆర్ఎస్ నేతల డబ్బులు పట్టుకోండి అని పిలునిచ్చారు. అడ్డగోలుగా సంపాదించిన సొమ్మును పట్టుకుని పేదలకు పంచాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడదాం అన్నారు.

# కామారెడ్డి రైతుల భూములు కాపాడటానికే కేసీఆర్‌పై పోటీ

## - గెలిపించాలని రేవంత్ విజ్ఞప్తి

**కామారెడ్డి (ప్రశ్న న్యూస్)** కేసీఆర్ మాయమాటలు, కేటీఆర్ నక్కజిత్తులు నమ్మి బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మోసపోవడం ఖాయం అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్‌ను గెలిపిస్తే కామారెడ్డిలో వేల కోట్ల విలువైన భూములను కబ్జా చేస్తారని హెచ్చరించారు. మంగళవారం కామారెడ్డిలో నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడిన రేవంత్ రెడ్డి కామారెడ్డిలో ఓటుకు రూ.10 వేలు ఇచ్చి ఓట్లను కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ చూస్తోందని ఆరోపించారు. కేసీఆర్ ఇచ్చే రూ.10 వేలకు ఆశపడి బీఆర్ఎస్‌కు ఓటు వేయవద్దన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వని కేసీఆర్‌కు ఓటు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. ఐదేళ్లుగా కేసీఆర్ సర్కార్ రుణమాఫీ పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. అందుకే కామారెడ్డి ప్రజలు తెలంగాణ దశ దిశను మార్చే తీర్పును ఇవ్వాలని కోరారు. పదేళ్లుగా సీఎంగా ఉన్న కేసీఆర్, ఇక్కడి ఎమ్మెల్యే మిమ్మల్ని మోసం చేశారని పేదలకు డబుల్ బెడ్రూంలు ఇవ్వలే, భూములకు పట్టాలు ఇవ్వలే నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలే కానీ ఇప్పుడొచ్చి ఆయనకు ఓటు వేయలని అడుగుతున్నారన్నారు. పదేళ్లలో గుర్తురాని అమ్మగారి ఊరు కొనాపూర్ ఆయనకు ఇప్పుడు గుర్తొచ్చిందట ఏనాడూ గల్ఫ్ కార్మికులను, బీడీ కార్మికులను ఆదుకోలేదన్నారు. సిద్దిపేట, సిరిసిల్ల కాదని కేసీఆర్ కామారెడ్డిలో పోటీకి దిగడానికి కారణం ఇక్కడి రైతుల భూములు గుంజుకునెందుకేనన్నారు. ఎన్నికలున్నాయనే మాస్టర్ ప్లాన్ ను తాత్కాలికంగా రద్దు చేశారని ఎన్నికల తరువాత మళ్ళీ మీ భూములను గుంజుకుంటడాదని ఆరోపించారు.కేసీఆర్ ను నమ్మడమంటే పాముకు పాలు పోసి పెంచినట్లేనన్నారు. కేసీఆర్ పాము లాంటి వాడు ఓటు వేశారో మిమ్మల్ని కాటు వేస్తాడని హెచ్చరించారు. కామారెడ్డి భూములను కంచె వేసి కాపాడేందుకే నేను ఇక్కడ పోటీకి దిగానని కేసీఆర్ గెలిచినా ఓడినా ఫామ్ హౌస్ లోనే పడుకుంటాడని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చారు .తెలంగాణను దోచుకోవాలంటే భయపడేలా కామారెడ్డి ప్రజలు కేసీఆర్‌కు శిక్ష విధించాలన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారిని ఆదుకుంటామన్నారు. బీడీ కార్మికుల సమస్యలు



పరిష్కరిస్తామని, రైతులు పండించే పంటకుగిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేస్తామని చెప్పారు. కామారెడ్డిలో అన్ని గ్రామాలను తిరిగి మీ అందరి కష్టసుఖాలను తెలుసుకోవాల్సి ఉన్నప్పటికీ రాష్ట్ర అధ్యక్షుడిగా రాలేకపోయాన్నారు. భవిష్యత్ కామారెడ్డిలో గ్రామగ్రామంలో పర్యటించి ప్రజలను కలుస్తానని ప్రజల కష్టాల్లో తోడుగా ఉంటాన్నారు. అందరు కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ఒకే విడతలో గజ్వేల్‌లో

# దళితులందరికీ దళితబంధు

### - గజ్వేల్‌లో కేసీఆర్ హామీ



**గజ్వేల్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న దళితులు అందరికీ ఒకే విడతలో దళిత బంధు మంజూరు చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. దళితవాడల నుంచి దరిద్రాన్ని పీకి అవతల పారేద్దామని చెప్పారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి తనకు 70 ఏళ్ల వయసు వస్తుందని, ఈ వయసులో తనకు పదవులపై ఆశ లేదని సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ తెచ్చిన కీర్తి ప్రతిష్ఠ తనకు అపారంగా ఉందని అన్నారు. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆఖరి రోజు తన సొంత నియోజకవర్గం గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సభలో మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని, ఆమె రాజ్యంలో అన్నీ ఆకలి చావులు, ఎమర్జెన్సీలు, ఎన్ కౌంటర్లే ఉన్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతలు, రైతు బంధు, 24 గంటల కరెంటుకు వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు. "ఫిబ్రవరి వస్తే నాకు 70 ఏళ్ల వయసు వస్తుంది. మీ ఆశీర్వాదంతో తెలంగాణ తెచ్చిన కీర్తి నాకు ఆకాశమంత. ఇక్కడ పదవులు ముఖ్యం కాదు. ఇప్పటికే పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను. తెలంగాణ భవిష్యత్తులో నిరక్షరాస్యత, పేదరికం లేని రాష్ట్రం అవ్వాలి. మంచి వైద్య సదుపాయాలు అందాలి" అని కేసీఆర్ అన్నారు.తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించిన తర్వాత ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు సిద్దిపేట గడ్డ తనకు బలాన్ని ఇచ్చిందని కేసీఆర్ అన్నారు. ఆ తర్వాత సాధించిన తెలంగాణను తీర్చిదిద్దడం కోసం తనను ఎమ్మెల్యేను చేసి, రాష్ట్ర ముఖ్యమంత్రిని చేసిన గడ్డ ఈ గజ్వేల్ అని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. గజ్వేల్ తన గౌరవాన్ని పెంచిందని, తనను ఈ స్థాయికి తెచ్చిందని చెప్పారు. గజ్వేల్‌కు రైలు వస్తుందని ఏనాడూ అనుకోలేదని.. కానీ రైలు కూడా వచ్చేసిందని అన్నారు. ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి గజ్వేల్ మోడల్ అభివృద్ధిని చూడటానికి ప్రతినిధులు ఇక్కడికి వస్తున్నారని అన్నారు. ఇక్కడి ఇంటిగ్రేటెడ్ మార్కెట్.. అడవుల పునరుద్ధరణ, మల్లన్నసాగర్ ప్రాజెక్టు అన్ని చూసేందుకు వస్తున్నారని అన్నారు. మిషన్ భగీరథ పథకాన్ని గురించి తెలుసుకోవడానికి కోమటిబండకు రాని రాష్ట్రమే లేదు భారత దేశంలో అని కొనియాడారు. అన్నింటికంటే ముఖ్యంగా ఇప్పుడు మనం తాగుతున్నది, సాగుకు వినియోగిస్తున్నది మనందరం ఎంతో పవిత్రంగా భావించే గోదావరి జలాలు అని అన్నారు. ఇప్పటికే చాలా గొప్ప అయిందని, ఇకపై మనం సంతోషపడితే సరిపోదని, ఇంకా చాలా అభివృద్ధి కావాల్సి ఉందని సీఎం కేసీఆర్ చెప్పారు.

### అంతకుముందు వరంగల్ లో..

అంతకుముందు కేసీఆర్ వరంగల్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో కూడా మాట్లాడారు. తెలంగాణ చరిత్ర వైభవానికి సాక్షీభూతంగా ఉన్న ఈ వరంగల్ వీరభూమికి తాను శిరసు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో కీలక ఘట్టాలకు వరంగలే వేదికగా నిలిచిందని కేసీఆర్ గుర్తు చేశారు. ఉద్యమంలో అతి భారీ బహిరంగ సభ ఈ వరంగల్ నగరంలోనే జరిగిందని అన్నారు. ప్రజలు వేసే ఓటు తెలంగాణతోపాటు వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయిస్తుందని అన్నారు. కాబట్టి అలాంటి ఓటును ఆషామాషీగా వేయవద్దని అన్నారు. మంచి అభ్యర్థికి ఓటు వేస్తే మంచి జరుగుతుందని అన్నారు. బాగా చర్చించుకొని, మంచి పార్టీ ఏదో, మంచి అభ్యర్థి ఎవరో తేల్చుకుని ఓటేయాలని కేసీఆర్ అని సూచించారు.

## భద్రత ఏర్పాట్లను పరిశీలించిన

# నంద్యాల జిల్లా ఎస్పీ

ఈనెల 30 తేదీన అవుకు రెండవ టన్నల్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి అవుకు టన్నెల్ నుండి 600 మీటర్ల దూరంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ను పరిశీలించి తీసుకోవలసిన భద్రత చర్యలపై కొన్ని సూచనలు చేశారు. హెలిప్యాడ్ నుండి అవుకు టన్నెల్ వరకు వున్న రహదారివెంట బందోబస్తు సిబ్బందిని నియమించాలని, హెలిప్యాడ్ వలయం చుట్టూ ఐరన్ బాడికేడింగుల వద్ద పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని, అవుకు టన్నెల్ వద్ద గల రోడ్డు కిరివైపులా బారికేడింగు వద్ద మరియు టన్నెల్ ఫొటోస్ ప్రదర్శన వద్ద పటిష్ట భద్రత చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు డోన్ ఆూఖ శ్రీనివాస్ రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఆూఖ సంతోష్ ,ఇంటెలిజెన్స్ డిఎస్పి గోపాలకృష్ణ ,ఆర్ అండ్ బి ఎస్.ఈ శ్రీధర్ రెడ్డి , మ్యాక్స్‌న్రాః లిమిటెడ్ జనరల్ మేనేజర్ శ్రీహరి , రూరల్ వాటర్ సప్లై ఎస్ .ఈ మనోహర్ , ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ం.ఇ పక్కిరయ్య ,స్పెషల్ బ్రాంచ్ సిఐ సుర్యమౌలి ఆవుకు ూఎ విష్ణు నారాయణ పాల్గొన్నారు.

# మహా దివ్య క్షేత్రంగా గోపీనాథ పట్నం

### - డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

**ఉంగుటూరు** ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం గోపీనాథపట్నం గ్రామం రానున్న రోజుల్లో మహా దివ్య క్షేత్రంగా రూపుదిద్దుకోబోతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. తన స్వగ్రామమైన గోపీనాథ పట్నంలో తన తల్లిదండ్రులు కీర్తిశేషులు కొట్టు వెంకటేశ్వరరావు, సరస్వతి పుణ్య దంపతులు 62 సంవత్సరాల క్రితం నిర్మించిన రామాలయం స్థానంలో ప్రస్తుతం పూర్తి రాతి కట్టడంతో రామాలయం పునర్నిర్మాణం చేపట్టారు. ఈ ఆలయంలో శ్రీ భక్తాంజనేయ స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 27వ తేదీ సోమవారం నుండి ప్రారంభమైన ఈ మహా కృతువు డిసెంబర్ 1వ తేదీ శుక్రవారం వరకు జరగనుంది. ఈ సందర్భంగా ఈ ఐదు రోజులపాటు విశేష పూజలు, హోమాలు, యజ్ఞ యాగాదులు వంటి దైవిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. పండిత వేదాంతం రాజగోపాలాచార్య చక్రవర్తి ఆధ్వర్యంలో ఈ మహా కృతువు జరుగుతుంది. ఇందులో భాగంగా రెండో రోజు మంగళవారం హోమం, అభిషేకాలు నిర్వహించారు. ప్రతిష్టించనున్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారి నూతన విగ్రహానికి గో పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. 1961 వ సంవత్సరంలో తన తల్లిదండ్రులు కొట్టు వెంకటేశ్వరరావు, సరస్వతి పుణ్య దంపతులు తమ స్వగ్రామమైన గోపీనాథ పట్నంలో ఈ గుడిని నిర్మించారన్నారు. అప్పటినుంచి ప్రతి ఏటా గర్భగుడిని, మూలవిరాట్ ను కదపకుండా ఆలయం అభివృద్ధి పనులు జరుగుతూనే వచ్చాయన్నారు. రామకోటి క్షేత్రం రామకోటి కృతువును ఏర్పాటు చేశారన్నారు. అటువంటి పుణ్య దంపతులకు జన్మించడం తన పూర్వజన్మ సుకృతంగా, అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. తన తల్లిదండ్రులు నిర్వహించిన అనేక దైవ కార్యక్రమాలు పుణ్య ఫలితంగానే తాను నేడు ఇంతటి ఉన్నత స్థానంలో ఉండగలిగాను అని అన్నారు. తన పుట్టిన ఊరుగా తన తండ్రి కట్టిన గుడి తరతరాలు చెక్కుచెదరని రీతిలో గుర్తుండిపోయే విధంగా రాతి కట్టడంతో ఆలయ పునర్నిర్మాణం చేపట్టామన్నారు. తాను ఇటీవల శృంగేరి పీఠానికి వెళ్ళినప్పుడు అక్కడ శ్రీరామచంద్రుడి పట్టాభిషేకం సపరివార సమేతంగా ఉండడాన్ని చూసి అదే రీతిన ఈ ఆలయంలోనూ ఉండే విధంగా ఏర్పాటు చేశానన్నారు. శ్రీరామచంద్రుడు భరత శత్రుఘ్నుడు లక్ష్మణులతో ఇలా సపరివార సమేతంగా ఉన్నటువంటి శ్రీరాముడు పట్టాభిషేకం ఘట్టాన్ని ప్రస్ఫుటించే విధంగా గోపీనాథపట్నం ఆలయంలో ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కొట్టు తెలియజేశారు. దీనిని చూస్తే శృంగేరి పీఠంలో చూసినది ఇక్కడ తలపిస్తుందన్నారు. ముక్కోటి ఏకాదశికి ఆలయ పనులన్నీ పూర్తి చేసి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆలయం పై భాగంలో బంగారు కలశం వస్తుందన్నారు. కుంబాభిషేకంతో శ్రీరాముడు పట్టాభిషేక కళ్యాణం చేయాలనే తలంపుతో ఈ కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. అలాగే దీంతో పాటు ఇక్కడ శివాలయం, కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నిర్మాణాలు కూడా చేపట్టామన్నారు. ఇటీవల తరచూ తనకు శ్రీశైలం వెళ్లే మహద్భాగ్యం దక్కిందని, అక్కడ శ్రీశైలంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల మాదిరిగానే గోపీనాథపట్నం లో నిర్మించే శివాలయంలోనూ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మల్లికార్జున స్వామి వారికి కుడివైపున సాక్షి గణపతి, ఎడమవైపున శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి విగ్రహాలు వస్తాయన్నారు.

# శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి గాంధీకి టీడీపీ నేతల మద్దతు

**-భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించిన టీడీపీ నేతలు -గాంధీని అధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు టీడీపీ నేతల తీర్మానం**

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, విప్ ఆరెకపూడి గాంధీని నియోజకవర్గ టీడీపీ నేతలు తమ సంపూర్ణ మద్దతు పలికారు. ఈ మేరకు ఎన్నికల ప్రచారంలో చివరి రోజైన మంగళవారం నియోజకవర్గంలోని 9 డివిజన్‌లకు చెందిన టీడీపీ అధ్యక్షులు, టీడీపీ నేతలు పెద్ద సంఖ్యలో మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్‌రావు నేతృత్వంలో గాంధీకి మద్దతుగా భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. టీడీపీతో పాటు బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీకి అనుకూలంగా పెద్ద పెట్టున నినాదాలు చేసారు. నియోజకవర్గంలో గాంధీని అధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు టీడీపీ శ్రేణులంతా అండగా ఉన్నామని మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్‌రావు తెలిపారు. కాగా టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విప్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఆ పార్టీ అంటే తనకు ఎంతో అభిమానమని, తన పుట్టినిల్లన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీ తనకు మద్దతుగా నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ నేతలు ముందుకు వచ్చి తమ పూర్తి మద్దతు తెలపటం అత్యంత సంతోషకరమన్నారు. నియోజకవర్గ ప్రజల మద్దతుతో హ్యాట్రిక్ సాధించటం తథ్యమని ప్రభుత్వ విప్ గాంధీ స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్‌ల టీడీపీ అధ్యక్షులు ,చిట్టిబాబు, రాజేందర్, నరేందర్,ముదిఇరాజ్, సయ్యద్, సిరోజుద్దీన్, మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- లిటిల్ మిలీనియం ప్రీ స్కూల్ ఆధ్వర్యంలో చిన్నారి విద్యార్థుల అవగాహన ర్యాలీ**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ప్రతి పౌరుడు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని లిటిల్ మిలీనియం ప్రే స్కూల్ ఆధ్వర్యంలో చిన్నారి విద్యార్థులచే ఓటు హక్కు నియోగించుకోవాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ భారత పౌరుల మైన మనము భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ చిన్ని ప్రయత్నం ద్వారా కొంతవరకైనా అవగాహన కలుగుతుందని భావిస్తున్నామని స్కూల్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చివరి రోజు ప్రచారంలో దుమ్ము లేపిన ఎమ్మెల్యే గాంధీ

**-భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు -కారు గుర్తుకే ఓటేద్దాం అభివృద్ధి కి పట్టం కడుదాం**

**-అడుగడుగునా జన నీరాజనం పూల వర్షం - ప్రచారంలో దండులా కదలి వచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు**

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ఈరోజు ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ద్విచక్ర ర్యాలీ ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకాపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు,ముక్తకంఠంతో మద్దతు తెలుపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే హ్యాట్రిక్ విజయం ఖాయమని, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా







ఎగురవేస్తామన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ విప్,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరేకాపూడి గాంధీ ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, అభ్యర్థి గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్,కేటీఆర్, సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో రూ.9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నమని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిదిన్నరేళ్లలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నామన్నారు. ప్రజలనుంచి స్వచ్ఛందంగా వస్తున్న స్పందనను చూసి అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని,ఈ విజయాన్ని కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు.

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తోడ్పడే విధంగా సీఎం కెసిఆర్ మ్యానిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు. సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగాఉందని, రాబోయే ఎన్నికల్లో విజయం తథ్యమని సుస్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, ప్రతిపక్షాల ఊహ కందని విధంగా మెజారిటీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. కేసీఆర్ పేదలు,రైతులు, మహిళల పక్షపాతి అని,ఈ మ్యానిఫెస్టో ప్రజలకు మరింతగా చేరువయ్యేలా ఉందని,సంక్షేమం, అభివృద్ధి సమాన ప్రాధాన్యత ఇవ్వడం జరిగినదన్నారు. కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని, అందరికి సన్న బియ్యం,అసరా పెన్షన్ల పెంపు,దివ్యాంగుల పెన్షన్ పెంపు,రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం మహిళలకు పెద్ద ఉపశమన్నారు. ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి 15 లక్షల పెంపు చేయడం గొప్ప విషయం అని,లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,అర్హులైన పేద మహిళలదరికి ప్రతి నెల రూ.3 వేలు జీవన భృతిని అందించడం గొప్ప విషయమన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమం,అభివృద్ధికి ఏం చేయబోతున్నామని పూర్తి ప్రణాళికను వివరించారు. కేసీఆర్ బీమా పేరుతో కొత్త స్కీమ్ అమలు చేసి ప్రజలందరికీ రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ బీమా,తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం,ఆసరా పింఛన్ కు దశల వారీగా నెలకు రూ.5 వేలకు పెంపు వంటి పలు కీలక హామీలు ప్రకటించిన సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేసారు.

దళిత బంధు, రైతు బంధు కొనసాగించడం, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం,మైనార్టీలకు జూ.కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మౌలిక వసతుల కల్పనకై కెసిఆర్ గొప్ప ఆలోచనల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ రంగంలో అతి పెద్ద భవనాలు, అత్యధిక ప్రజానీకం నివాసిస్తున్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైన పరిస్థితుల్లో సీఎం కేసీఆర్ దూర దృష్టితో మంత్రి కేటీఆర్ ప్రణాళికలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ ద్వారా సాఫీగా ప్రయాణాలు సాగె విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ లో భాగంగా తొలి ఫలితం అయిన అయ్యప్ప సొసైటీ అండర్ పాస్ ప్రారంభించడం జరిగినదని తెలిపారు. ఎస్ఆర్డిపి లో భాగంగా 10 పనులకు గాను 9 పనులు పూర్తి అయ్యాయని, మరొకటి పురోగతిలో ఉందని వెల్లడించారు. ప్రత్యమ్నాయ రోడ్లు,ఫ్లై ఓవర్లు, అండర్ బ్రిడ్జిలు కొత్త ప్రతిపాదనలతో బ్రహ్మాండంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోకూడా అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని, ఎక్కడ పనులు ఆపకుండా ఎన్నో స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అధికారులను సమన్వయ పర్చుకుంటూ ఇన్ని రోడ్లు అభివృద్ధి చేశామన్నారు. అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, మాకు చాలా గౌరవంగా ఉందని చెప్పడానికి ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సంక్షేమ పథకాలే సునీతమ్మను గెలిపిస్తాయి

**కొల్చారం మండలం బిఆర్ఎస్వీ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్..!!!**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను చూసి నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీత లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని కొల్చారం మండలం బిఆర్ఎస్వీ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ ఆశ వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఏడు గంటలు కరెంటు ఇచ్చి రైతులను నానా అవస్థలు పెట్టి, పెట్టుబడి లేక రైతులు ఆగమాగం అయి ఆత్మహత్యలు చేసుకున్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కరెంటు సాగు నుంచి కష్టాలు లేవని చెప్పారు 11 సార్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీ 55 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలన చేసిందని 24 గంటలు కరెంటు కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఇవ్వలేదని కొల్చారం బిఆర్ఎస్వీ మండల వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ ప్రశ్నించారు, రేవంత్ రెడ్డి కరెంటు అవసరం లేదని మూడు గంటలు కరెంటు ఇస్తే సరిపోతుందని అంటున్నారని చెప్పారు, మూడు గంటలు ఇస్తే గుంట కూడా పరదన్నారు రైతన్నకి 24 గంటలు కరెంటు ఇచ్చే పెట్టుబడి సహాయం, రైతుబంధు ఇచ్చే పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతును ఆదుకున్న ఏకైక ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమని పేర్కొన్నారు బీడీ కార్మికులకు వితంతువులకు అన్ని వర్గాల వారికి రెండు వేల పెన్షన్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని కొల్చారం మండలం బిఆర్ఎస్వీ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ పేర్కొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్స్ లు కీలకం

**జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ రాజర్షి షా.**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) సాధారణ ఎన్నికలు 2023, ఎన్నికల నియమావళి అమలులో బాగంగా, మంగళవారం కలెక్టర్ కార్యాలయం లో నీ, సమావేశ మందిరం లో మైక్రో అబ్జర్వర్స్ కు రెండవ సారి శిక్షణ కార్యక్రమ సమావేశం ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ రాజర్షి షా , జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు తో సమావేశం లో పాల్గొన్నారు. ఈ సదర్భంగా జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ మాట్లాడుతూ ..ఈ నెల నవంబర్ 30 న పోలింగ్ ఉన్నందున, మెదక్ జిల్లా లో ఉన్న రెండు నియోజకవర్గాలలో ఎన్నికల లో మైక్రో అబ్జర్వర్ల కీలకం అని అన్నారు. మైక్రో అబ్జర్వర్స్ లు పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల్లో ర్యాంప్ ,త్రాగు నీరు, విద్యుత్, టయిలెట్స్, లాంటి సదుపాయాలు , పోలింగ్ నిర్వహణ , ఈవీఎం , వివిపిఏటి పోలింగ్ ఏజెంట్ ల నియామకం, ఇంక్ , ఎన్నికల నిర్వహణ జాగ్రతగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. మాక్ పోలింగ్ , సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు కు చోటు లేకుండా చూడాలని,ఎన్నిక ము%శీ%దు, ఎన్నికల అనంతరం మైక్రో అబ్జర్వర్స్ తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పోలింగ్ రోజు చేయాల్సిన విధుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమ%శీ% లొ తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర , మైక్రో అబ్జర్వర్స్,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మను నమ్ముకో ఆశీస్సులు అందుకో

**మాతా ను దర్శించుకున్న అయ్యప్ప స్వాములు - వైభవంగా రేణుకా మాతా అభిషేకం**

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులే కోటి సంపదలతో సమానమని పాల్వంచ మాదవి రామకృష్ణ గౌడ్, స్వరూప భూమాగౌడ్ దంపతులు అన్నారు. అమ్మను నమ్ముకుని ఆశీస్సులు తీసుకోని చేసిన పనులు సత్ఫలితాలనుస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ద్వితీయ వార్షికోత్సవము అనంతరం 52 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాల్వంచ మాదవి రామకృష్ణ గౌడ్, స్వరూప భూమగౌడ్ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరిక ల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నదాన వితరణలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమా రాజగౌడ్ , ఎంపీటీసీ అరుణ కృష్ణగౌడ్ , సొసైటీ చైర్మన్ నాగురిమనోహర్, రామకృష్ణ గౌడ్, రామాగౌడు,దుర్గ ప్రసాద్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్ ,పాపగౌడ్ ,శ్రీనివాస్ గౌడ్ ,సత్యనారాయణగౌడ్,జీవ, సంతోష్ ,అయ్యప్ప స్వాములు ,సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## సునీతమ్మ గెలుపుకై వినూత్న ప్రచారం చేసిన

**సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామాంజనేయులు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీత లక్ష్మారెడ్డి గెలుపు కోసం కౌడిపల్లి మండలం వెంకట్రావు పెట్ బస్టాండ్ వద్ద ఒక హొటల్లో బజ్జీలు వేస్తూ వినూత్న ప్రచారం చేసిన కౌడిపల్లి మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామాంజనేయులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత రెడ్డి ని గెలిపిస్తే ప్రతి ఒక్కరికి ఏదో రూపంలో మీ కుటుంబంలోకి చేరుతాయి సంక్షేమ పథకాలు పెన్షన్ 2000 నుండి 5000 రూపాయలకు పెంచబోతున్నామని తెలిపారు డ్వాక్రా మహిళలకు మూడువేల రూపాయలు ప్రతి నెల పింఛన్ ఇవ్వబోతున్నట్లు తెలిపారు డిసెంబర్ నుండి 400 రూపాయలకే సిలిండర్, కళ్యాణ లక్ష్మి , రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు ఇప్పించి రేషన్ షాపులలో సన్న బియ్యం ఇవ్వబోతున్నట్లు కౌడిపల్లి మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామాంజనేయులు తెలిపారు.

# స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ రాజర్షి షా .**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) సాధారణ ఎన్నికలు 2023, ఎన్నికల నియమావళి అమలులో బాగంగా స్థానిక బి వి ఆర్ ఐ టి ఇంజనీరింగ్, ( బీఈడీ ) కలశాల లో మంగళవారం స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లను పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లలో లోపాలు లేకుండా పటిష్ట పర్చాలని ఆయన అన్నారు. కౌంటింగ్ సెంటర్ లో విద్యుత్, బారికెడ్స్, మీడియా సెంటర్,ఇంటర్ నెట్,అబ్జర్వర్ రూం, బందోబస్తు లాంటి ఏర్పాట్ల ను పరిశీలించారు.కౌంటింగ్ రోజు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, కౌంటింగ్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు .

## జోరుగా బిఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం

**గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని వై మాందాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి తరపున ప్రచారాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సునీత లక్ష్మారెడ్డి ని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నుండి ప్రతి గ్రామంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అని వారు తెలిపారు వై మాదాపూర్ గ్రామంలో మరెన్నో సంక్షేమ పథకాలను తెచ్చుకొని గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని అభివృద్ధి అనేది అది కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని సునీత లక్ష్మారెడ్డికి కారు గుర్తుకు ఓటు వేసి గ్రామాన్ని అభివృద్ధికి ముందుకు తీసుకుపోవాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజా గౌడ్ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూకుట్ పల్లి నియోజకవర్గంలో మాధవరం హ్యాట్రిక్ తథ్యం



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కారు సారు సర్కారు టిఆర్ఎస్ నేతల్లో ఇదే ఇప్పుడు ఆ టాపిక్ గా మారింది. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావాలి, కూకటి పల్లి నియోజకవర్గం అభ్యర్థిగా మాధవరం కృష్ణారావు గెలుపొంది మంత్రివర్గంలో చోటు దక్కాలని బోయిన్ పల్లి టిఆర్ఎస్ నాయకులు బోయిన్ పల్లి రిటైల్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు మక్కల సత్యనారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు. మాధవరం కృష్ణారావు అత్యధిక మెజారిటీతో గెలుపొంది, మంత్రివర్గంలో చోటు దక్కించుకోవాలని మార్కెట్ లో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి



దేవాలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి మొక్కులు చెల్లించి ఎమ్మెల్యే కృష్ణారావును దీవించి ఎన్నికల్లో అత్యధిక విజయం సాధించే లాగున అమ్మవారి అనుగ్రహం పొందాలని అమ్మవారికి ప్రార్థించారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ నాయకులు బైక్ ర్యాలీని నిర్వహించారు కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మాధవర కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేశారు. బోయిన్పల్లి టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి మొదలైన ఈ బైక్ ర్యాలీ, హస్మత్ పేట అంబేద్కర్ చౌరస్తా మీదుగా మెయిన్ రోడ్డు దుబాయ్ గేట్ పేరు గల్లి స్టార్ కేఫ్ ముసాభి చౌరస్తా అంజయ్య నగర్ జయశంకర్ నగర్ కట్ట మైసమ్మ నగర్, అబ్రార్ నగర్ పెద్ద మసీద్ మోడల్ మార్కెట్ సెయింట్ పాల్ స్కూల్ చౌరస్తా వడ్డెర బస్తి సంఘం నుండి గంగపుత్ర సంఘం భాగ్యశ్రీ గార్డెన్ హై టెన్షన్ రోడ్డు ఓల్డ్ బోయిన్పల్లి ఈద్గా బోయిన్పల్లి ఎస్సీ బస్తి వార్డ్ సిటీ కేఫ్ చౌరస్తా వరకు. సుమారు 1000 బైక్లతో భారీ ర్యాలీ నిర్వహించి బీఆర్ఎస్ నేతలు తమ సత్తాను చాటారు.ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకోసం కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్ద నరసింహ యాదవ్ కోరారు.. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్ , మాజీ కౌన్సిలర్ మక్కలనర్సింగ్ రావు బిఆరెఎస్ సినియర్ నాయకులు ఏనుగులతిరుపతి, బిఆరెఎస్ సినియర్ నాయకులు కర్రె జంగయ్య బల్వంత్ రెడ్డి కర్రే లావణ్య బోయిన్పల్లి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మన్నే ఉదయ్ యాదవ్, బోయిన్పల్లి మార్కెట్ మాజీ సభ్యులు మర్రి బాల్ రాజ్,కూకుట్పల్లి నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ ఇజాజ్ , బిఆరెఎస్ సినియర్ మహిళా నాయకురాలు రాజేశ్వరి డివిజన్ మైనారిటీ ప్రెసిడెంట్ ఇర్ఫాన్ భాయ్ సెక్రెటరీ హరినాథ్, కూకుట్పల్లి నియోజకవర్గం కార్మిక విభాగం కార్యదర్శి పోచయ్య కుర్మ, మహిళా ప్రెసిడెంట్ లలిత జనరల్ సెక్రెటరీ అనురాధ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బుర్రి యాదగిరి బీసీ సెల్ ప్రెసిడెంట్ మట్టి శ్రీనివాస్ మైనార్టీ ప్రెసిడెంట్ జహంగీర్ భాయ్ ఎస్టీ ప్రెసిడెంట్ కమల్... సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కంటోన్మెంట్లో బిఆర్ఎస్ గెలుపు

# ఖాయం ముప్పిడి గోపాల్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే టిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని కంటోన్మెంటు నియోజకవర్గం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్ స్పష్టం చేశారు. గత తొమ్మిదిన్నర ఏళ్లుగా బిఆరెఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడంతో పాటు,రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని సీఎం కేసీఆర్ ను టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కొనియాడారు. ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో ప్రపంచస్థాయి పెట్టుబడులు హైదరాబాద్కు రావడం ఐటీ లో ఉపాధి అవకాశాలు భారీగా పెరగడం, రాష్ట్ర ఐటి ఎక్స్పోర్ట్స్ గణనీయంగా పెరిగి కోట్ల రూపాయల ఆదాయాన్ని తీసుకువచ్చాయని వివరించారు. తాగునీరు సాగునీరు డబల్ బెడ్ రూమ్, రైతుబంధు రైతు బీమా రైతు భరోసా, వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు, పేదింటి ఆడబిడ్డ పెళ్లికి పెద్దన్నగా నిలిచి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్ర ప్రజల మనసును దోచుకున్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని పొగిడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అతిపెద్ద కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి ఎత్తిపోతలకు శ్రీకారం చుట్టి మెట్టలో మిట్ట భూములను సస్యశ్యామలం చేసి ఏటా రెండు పంటలు పండించేందుకు రైతులకు వెసులు బాటు కల్పించిన అపర భగీరధుడిగా పేరు తెచ్చుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహానగరం వేదికగా కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా భూమి విలువను 100 రెట్లు పెంచి రైతే రాజు అన్నట్లు, అలాగే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి ప్రభుత్వాన్ని పి ఎం సీట్లో కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూర్చుంటారని ముప్పడి గోపాల్ జోస్యం చెప్పారు. అదేగాక అధికారంలోకి వచ్చిన తర్వాత వినూత్నమైన,మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తారని మీడియా సమావేశంలో గుర్తు చేశారు. కంటోన్మెంట్ లో జంపన ప్రతాప్,రామకృష్ణల పై ముప్పిడిగా గోపాల్ విమర్శలు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులో మూడు దశాబ్దాలుగా ఏక ఛత్రాధిపత్యం వహిస్తూ స్థానిక అభివృద్ధికి అడ్డపడుతున్న నేతలు వీరే అని ఆయన ఆరోపించారు. ఎప్పుడు సార్వత్రిక ఎన్నికలు వచ్చినా ఒంటుపై చొక్కాను మార్చినట్లు భుజంపై పార్టీ కండువాలు మార్చే ఈ నేత ప్రజలను తప్పుదారి పట్టించే లాగున బిజెపికే ఓటు వేయాలని చెప్పడం, ప్రచారం చేయడాన్ని సిగ్గుచేటని ఏద్దేవా చేశారు. మరోవైపు రెండు దశాబ్దాల క్రితం కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడిగా పనిచేసిన జంపన ప్రతాప్, రెండో వార్డులో వంతెన నిర్మాణం కోసం పది లక్షల రూపాయలతో ఆమోదం తెలుపగా, దానికి మోకాలాడేసి ప్రస్తుతం దాని విలువ ఐదు కోట్లకు చేరిందని ఈ నిర్మాణ ఖర్చులు ప్రజల సొమ్మేనని,ఇలా అమాయక ప్రజల సొమ్మును కాజేసేందుకు కుట్రలు చేసిన ఇటువంటి నేతలకు ఓటుతో బుద్ధి చెప్పి చెక్ పెట్టాల్సిన అవసరం ఉందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముప్పిడి గోపాల్.

ఇక మరోవైపు కంటోన్మెంట్ బోర్డ్ ఉపాధ్యక్షుడిగా గతంలో పనిచేసిన, ప్రస్తుతం బోర్డు సివిల్ మెంబర్గా పని చేస్తున్న రామకృష్ణ అభివృద్ధిని పక్కనపెట్టి రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం, ఉన్నత న్యాయస్థానం మెట్లు ఎక్కి న్యాయం కోసం పోరాటం చేస్తున్నామని ప్రజలకు తెలియజేయడం, రాజకీయ గురువు సాయన్నకే వెన్నుపోటు పొడవడం అని అభివర్ణించారు. ఈ ఎన్నికల్లో దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న,ఆయన చేసిన అభివృద్ధి,మంచితనం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఈ మూడింటి కలయిక, మరోవైపు అమాయకమైన లాస్య నందిత , గతంలో కార్పొరేటర్ గా ప్రజలకు సేవనంది సేవలు అందించి, దశాబ్దం పాటు నియోజకవర్గం లో ప్రజలకు తండ్రితో కలిసి సేవలందించిన అభ్యర్థిని అఖండ విజయంతో గెలిపించాలని ఓట్లకు సూచించారు. ఎన్నికల సమయంలో అధికార పార్టీ నేతలను టార్గెట్ చేసి మాట్లాడడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ రామకృష్ణ ల ఆధ్వర్యంలో బోర్డులో అభివృద్ధి ఏం జరిగిందో శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈవెంట్స్ చేసే రామకృష్ణ ఏ విధంగా రాజకీయాల్లో అడుగుపెట్టారు ఏ విధంగా కోట్ల రూపాయలు ఆర్జించారు ఒకసారి జ్ఞాపకం చేసుకోవాలని సూచించారు. డబ్బుల కోసం పార్టీ మార్చే జంపన ప్రతాప్ కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కనీసం పార్టీ కండువా కూడా కప్పుకోలేదని ఎదవ చేశారు.డబ్బుల కోసం గడ్డిని సైతం తినేందుకు సిద్ధమవుతారని విమర్శించారు. భాంటీయా ఫర్నిచర్ ల్యాండ్ విషయంలో ఏం జరిగింది? ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు?దీని వెనకాల ఎవరి హస్తముందో ఒకసారి జ్ఞాపకం చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. దొంగల మాటలను ప్రజలు నమ్మొద్దు, మోసపోవద్దని సూచించారు ఈ ఎన్నికల్లో గులాబీ పార్టీకి పట్టం కట్టి మూడవసారి కెసిఆర్ సీఎం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## సీఫెల్ కాలనీలో ఓటరు అవగాహన ర్యాలీ





మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) సీఫెల్ కాలనీ అధ్యక్షుడు సుభాష్ ఆధ్వర్యంలో, సీఫెల్ కాలనీలో ఓటరు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఓటు కేవలం హక్కు మాత్రమే కాదని దానిని వినియోగించే బాధ్యత ఓటు వున్న ప్రతి పౌరుని మీద వుందని, ఓటు మన భవిష్యతును మనం ఎంచుకునే అద్భుత అవకాశమని ప్లకార్డులు ప్రదర్శిస్తూ కాలనీలో ర్యాలీ నిర్వహించారు. ఓటు వున్న ప్రతి వ్యక్తి ఓటు వేయాలని కాలనీ ఓటర్లకు సుభాష్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో కాలనీ కార్యనిర్వాహక సభ్యులతోపాటు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ సభలో ఫిషరీస్ ఫెడరేషన్ వైస్ చైర్మన్ దీటి మల్లయ్య గంగపుత్ర

**స్పెషల్ రిప్రెజెంటేటివ్'గా హాజరైన మల్లయ్య**

**గజ్వేల్'లో గెలిపించాలని కోరిన గంగపుత్ర నాయకుడు**

**మరోసారి సీఎం అవుతారని ఆకాంక్షించిన మత్స్యకార నేత**





గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ )సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ మేరకు సభకు ప్రత్యేక ఆహ్వానితుడిగా రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య వైస్ ఛైర్మన్, తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దీటి మల్లయ్య హాజరయ్యారు.

### కేసీఆర్'కు గజ్వేల్ గంగపుత్రులు అండగా నిలవాలి : మల్లయ్య

అధికార పార్టీ బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా మరోసారి కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం బరిలో నిలిచారు. దీంతో మరోసారి కేసీఆర్ గెలవాలని మల్లయ్య ఆకాంక్షించారు. ఇందుకు జిల్లా గంగపుత్రులంతా తమ వంతుగా కేసీఆర్ కోసం సహకరించాలని మల్లయ్య సూచించారు. కీలకమైన గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ మరోసారి గెలిచి మూడోసారి తెలంగాణ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించాలని మల్లయ్య కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ మేరకు అధికార పార్టీకి టీఎస్'జీయూఏసీ మద్దతు ప్రకటించింది. జేఏసీ కన్వీనర్ కైరంకొండ యాదగిరి గంగపుత్ర, సంఘం రాష్ట్ర నాయకులు గడప దేవేందర్ గంగపుత్ర, పాక మధుసూదన్ గంగపుత్ర, ఇటికెల సతీష్ కుమార్ గంగపుత్ర సహా కొండపోచమ్మ రిజర్వాయర్, మల్లన్నసాగర్, కిష్టాపూర్, పల్లెపాడు, గజ్వేల్ నియోజకవర్గం గంగపుత్ర సంఘం నాయకులు పెద్ద ఎత్తున సభలో పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించిన అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ ప్రజలకు సేవ చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని హామీ, కేసీఆర్ ప్రభుత్వంపై పూర్తి విశ్వాసంతో ప్రజలు ఆశీర్వదిస్తారని ధీమా**



కాప్రా (ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పొద్దున లేచింది మొదలు ఇల్లిల్లూ తిరుగుతూ స్థానికులతో మమేకమవుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, చేయబోయే పనులను వివరించి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఎన్నికల ఇంఛార్జి, ఛైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారంలో భాగంగా



6 వేల బైక్ లతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఓపెన్ టాప్ వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీలో ముందుకు సాగారు. ప్రచారానికి చివరిరోజు కావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఏఎస్ రావు నగర్ నుంచి మొదలైన ర్యాలీ ఈసిఐఎల్, కాప్రా, మీర్పేట్ హెచ్ బీ కాలనీ, మల్లాపూర్, నాచారం, హబ్సిగూడ, ఉప్పల్ వరకు సాగింది. ఈ భారీ బైక్ ర్యాలీ కార్యకర్తల్లో జోష్ నింపింది. ఉప్పల్ నియోజకవర్గం రహదారులన్నీ బీఆర్ఎస్ జెండాలతో గులాబీమయం అయ్యాయి, జై తెలంగాణ జై కేసీఆర్ కారు గుర్తుకు మన ఓటు నినాదాలతో హెూరెత్తించారు. బీఆర్ఎస్ పార్టీ పాటలతో డిజె సౌండ్ లో పార్టీ శ్రేణులు అంతా కూడా డాన్సులతో సందడి చేశారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి ఉప్పల్ ప్రజలకు సేవ చేస్తా అని, పిలుపు మేర దూరంలో ఉంటూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ ఉప్పల్ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని, ఈనెల 30వ తారీకు జరిగే ఎన్నికలలో ఈవీఎం మిషన్లో మూడో నెంబర్ లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. గెలిచిన తర్వాత మీ అందరినీ కంటికి రెప్పల కాపాడుకుంటూ, కడుపులో పెట్టుకుని చూసుకుంటానని నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీ శ్రేణులను ఉద్దేశించి లక్ష్మారెడ్డి మాట్లాడారు. టికెట్ అనౌన్స్మెంట్ అయినా రోజు నుండి 40 రోజులుగా పార్టీ శ్రేణులు విశ్రాంతి లేకుండా ప్రజల్లో తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రేమ పూర్వకంగా ప్రతి ఓటరును కలుస్తూ కష్టపడుతున్న వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. మరో మూడు రోజులు అదే స్ఫూర్తితో పోలింగ్ రోజు చివరి ఓటు కూడా పడేంతవరకు పార్టీ శ్రేణులంతా కూడా బీఆర్ఎస్ సైనికులై గులాబీ దళం గుబాళింపు ఉప్పల్ నియోజకవర్గం అంతా వ్యాపించే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. పోలీసుల సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి సమన్వయంతో బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ఎంబిసి మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, బొంతు శ్రీదేవి యాదవ్, శాంతి సాయి జెన్ శేఖర్, పన్నాల దేవేందర్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు గుండారపు శ్రీనివాస్ రెడ్డి, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, డివిజన్ అధ్యక్షులు, సెక్రటరీలు, పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ లో మహాత్మా జ్యతిరావ్ పూలే వర్ధంతి

**బద్వేలు** బద్వేలు పట్టణం లోని సిద్దవటం రోడ్డు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పూలే 133 వ వర్ధంతి వేడుక కార్యక్రమం పూలే ఆశయ సాధన సమితి ఛైర్మెన్ గురుమూర్తి ఉత్సవకమిటి ఛేర్మెన్,మున్సిపల్ వైస్ ఛేర్మెన్ యర్రగొల్ల గోపాలస్వామి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు ముఖ్య అదిథులుగా హాజరైన బద్వేలు యం.యల్.ఎ డా.సుధ గారు,ముఖ్య ఆహ్వానితులుగా వై.యస్.ఆర్ సి.పి గిద్దలూరు ఇన్చార్జి గానుగపెంట శ్రీనివాసులు,యోగివేమన యూనివర్సిటీ కౌన్సిల్ సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు,వై.యస్.ఆర్ .సి.పి బద్వేలు మునిసిపల్ అధ్యక్షులు సుందరామిరెడ్డి,వై.యస్.ఆర్.సి.పి జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి,జాతీయ బి.సి సంక్షేమ సంఘ బద్వేలు నియోజకవర్గ అధ్యక్షులు పి.అనిల్ కుమార్,బి.సి చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు బి.సి రమణ హాజరై పూలే విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా యం.యల్.ఎ మాట్లాడుతూ 19 వ శతాబ్దంలో విద్యకు దూరంగా వున్న శూద్ర అతిశూద్ర కులాల వారు మరియు ముఖ్యంగా స్త్రీలు విద్యావంతులు అయితేనే కుటుంబము దేశము అభివృద్దిచెందుతుందని మహారాష్ట్ర లోని పూణేలో అతిశూద్ర బాలికల కోసం 1848 లో పాఠశాలను ఏర్పాటుచేసి బహుజనుల, స్త్రీల విద్యాభివృద్దికి కృషిచేసిన విద్యాదాత పూలే అన్నారు ఆయన ఆశయాల సాధన కొరకు అఅందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు పూలే ఆశయ సాధన సమితి మరియు జాతీయ బి.సి సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లా కాట్గూన్ అను గ్రామంలోని ఒక వెనుకబడిన కులంలో 1827 ఏప్రిల్ 11వ తేదీన జన్మించి బహుజనుల విద్యాభివృద్దికే కాకుండా కర్షక కార్మికుల సమస్యల పైన మరియు కుల నిర్మూలన కొరకు 1873 లో గులాంగిరి అనే పుస్తకాన్ని వ్రాశారు బహుజనుల విముక్తి కోసం పద్యాలు పాటలు నాటికలు వ్రాశారు.బ్రిటీష వారితో మహాత్మా అను బిరుదు పొందారు ఆజీవితాంతం బహుజనుల స్త్రీల స్వేచ్ఛ సమానత్వం కోసం పోరాడి నవంబరు 28, 1890 లోచనిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి.సి ఉద్యోగ సంఘం నాయకులు కె.రమేష్ యాదవ్, జాతీయ బి.సి సంక్షేమ సంఘ జిల్లా వర్కింగ్ అధ్యక్షులు యు.రమణ యాదవ్,కౌన్సిలర్లు రెడ్డయ్య ,సత్యనారాయణ,ఆవాజ్ కమిటి అధ్యక్ష కార్యదర్శులు యస్.ఎ సత్తార్, అన్వర్ భాష,దళిత నాయకులు సి.నారాయణ, చిన్నయ్య, మునెయ్య, బి.సి నాయకులు రంగరాజు, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### కడప పాత బస్టాండ్‌లో

## స్పందన లేని సీసీ కెమెరాలు

**- కడప పాత బస్టాండ్ లో జరుగుతున్న దొంగతనాలను అరికట్టాలి**



**కడప** రోజురోజుకు పాత బస్టాండ్ లో దొంగతనాలు పెరుగుతున్నాయని వాటిని అరికట్టాల్సిన ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా సీసీ కెమెరాలు పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రయాణికుల వస్తువులను డబ్బులను దొంగలు సులభంగా దొంగతనాలు చేసుకుంటున్నారని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ కడప నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు ఆవేదన వ్యక్తం చేశారు స్థానిక పాత బస్టాండ్లో నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొరికిన కాడికి పరుసులు, సెల్ ఫోన్లు,డబ్బులు,బ్యాగులు విలువైన వస్తువులు చోరీలు చేస్తూన్నారనారు కడప పాత బస్టాండ్ లో ఇతర ప్రాంతాలకు ప్రయాణం చేసే ప్రయాణికులు భయభ్రాంతులకు గురి అవుతున్నారన్నారు పోలీస్ వారు దృష్టి సరిగ్గా పెట్టక పోవడం చేత ,సీసీ కెమెరాలు సరిగ్గా పనిచేయక పోవడం, సీసీ కెమెరాలు చూపుడుకు మాత్రమే పనికొస్తున్నాయి కానీ పనిచేయడం లేదు వెంటనే పోలీస్ వారు సీసీ కెమెరాలను ఉపయోగం లేక పెట్టడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు మరియు అధిక మొత్తములో ఆర్టీసీ వారు సెర్చ్ చార్జీల పేరుతో పెద్ద మొత్తంలో ప్రజల నుండి ధనాన్ని అర్జిస్తున్నారు కానీ ప్రజలకు ఎటువంటి సౌకర్యాలు అందించడం లేదు ఇటువంటి అక్రమాలకు పాల్పడుతున్న చిల్లర దొంగలపైన ప్రత్యేకమైన నిఘా వుంచి ప్రజల యొక్క వస్తువులను వారి ధనాన్ని కాపాడవలసిందిగా డివైఎఫ్ఐ కడప పట్టణ కమిటీ డిమాండ్ చేస్తుంది 26 నవంబర్ 2023 వ తేదీన ఒక మహిళ పాత బస్టాండ్ లో తన పర్సును అందులోని 25 వేల రూపాయలను సెల్ ఫోను పోగొట్టుకొని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు పోగా అక్కడ సీసీ కెమెరాలను పరీక్షించండి అని అడగగా సీసీ కెమెరాలు పనిచేయడం లేదు అని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వారు తెలపడం జరిగింది ఆర్టీసీ వారిని అడగగా సీసీ కెమెరాలు మా పరిధిలో లేవని అవి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వారు పర్యవేక్షణలో ఉన్నాయని చెప్పారని వారు తెలిపారన్నారు ఆర్టీసీ వారు మెరుగైన వసతులు కలిగించాలి పోలీసు వారు వెంటనే పాత బస్టాండ్ లోని సీసీ కెమెరాలను ఉపయోగం లోకి తీసుకురావాలని, పోలీసు వారు ప్రత్యేకమైనటువంటి దృష్టి పెట్టాలని డివైఎఫ్ఐ కడప కమిటీగా డిమాండ్ చేస్తున్నమన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు విజయ్ సహాయ కార్యదర్శి యూసఫ్ నాయకులు నాగార్జున, జగదీష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## సిహెచ్ ఓలు వెంటనే ఆందోళన విరమించాలి

**అమరావతి:** సహేతుకం కాని డిమాండ్లతో ఆందోళన చేస్తున్న సామాజిక ఆరోగ్యాధికారులు వెంటనే తమ ఆందోళనను విరమించుకుని ప్రజారోగ్య పరిరక్షణా విధుల్లో చేరాలని వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు ఒక ప్రకటనలో కోరారు. గ్రామీణ ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం 2019 నుండి సిహెచ్వోల నియామకాలను చేపట్టిందని ఆయన వివరించారు. 2019లో 697 మంది, 2020-22లో 4,519 మంది, 2022-23లో 4816 మంది సిహెచ్వోలు నియమితులయ్యారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి 5 వేల జనాభాకు ఒక ఆరోగ్య ఉపకేంద్రం వుండాల్సి వుండగా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో దాదాపు 2500-3000 మంది జనాభాకు ఒకటి వంతున డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ లను మంజూరు చేసిందని వివరించారు. ఈ క్లినిక్ లలో నియమితులైన సిహెచ్వోలను కాంట్రాక్ట్ పద్ధతిలో ఒక ఏడాది కాంట్రాక్ట్ పై నియమితులయ్యారనీ, వారి పనితీరు అంచనా ఆధారంగా ఆ కాంట్రాక్ట్ ను పునరుద్ధరించటం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వీరికి నెలకు రు.25,000 వంతున వేతనంతో పాటు రు.15000 ప్రోత్సాహకాన్ని (మొత్తం నెలకు రు.40,000) వంతున వారి పనితీరు ఆధారంగా అందజేయటం జరుగుతోందని వివరించారు. నియామక సందర్భంలో వీరు ప్రభుత్వంతో కుదుర్చుకున్న వార్షిక ఒప్పంద షరతుల ప్రకారం విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, ఎటువంటి అశక్తత కారణంగా విధులు నిర్వహించలేకపోయినా జిల్లా ఆరోగ్య సమాఖ్య (ఆతిబబిసతిఇఃబి ఊ।జ్గీ÷బిర ÷ానీఇఃతి।బా), వారి వేతనాలను నిలుపు చేయటంతో పాటు విధుల నుండి తొలగించే అధికారం కలిగి వుంటుందన్న అంశం అత్యంత ప్రధానమైనదని ఆయన గుర్తు చేశారు. సిహెచ్వోల పనితీరు అంచనా వేసే కమిటీ వారి పనితీరు ఆధారంగా అదనపు ప్రోత్సాహకాన్ని అందిస్తుందన్నారు. వారు తమకు నిర్దేశించిన విధంగా ప్రధాన కేంద్రంలో అందుబాటులో వుండి పాముకాటు, వడదెబ్బ వంటి అత్యవసర సేవలను అందించాలని ఇందుకు అదనంగా వారికి కాంట్రాక్ట్ ప్రోత్సాహకంతో పాటు మరో 30 శాతం (రు.4,500) అందించాలని నిర్ణయించిందని, ఈ ప్రకారమే ఇప్పుడు వేతన చెల్లింపులు కొనసాగుతున్నాయని వివరించారు. కొన్ని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారని, ఇందులో తమ వేతన శ్రేణిని రు.25,000 మూల వేతనం(మరియు రూ.15000 ఇన్సెంటివ్) నుండి రు.35,000లు మూల వేతనంగా ఇవ్వాలని, వార్షిక ఇంక్రిమెంట్ అందజేయాలని, ఏడాదికి 35 రోజులు సెలవులు మంజూరు చేయాలని, తమ విధులకు అవసరమైన మార్గదర్శకసూత్రాలను జారీ చేయాలని, సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని కోరారన్నారు. అలాగే దశలవారీ ఆందోళన కార్యక్రమాలను కూడా పేర్కొన్నారన్నారు. నవంబర్ 20, 21 తేదీలలో అందరు డిఎంహెచ్ఓలు, వైద్యాధికారులకు నోటీసులు అందచేయటం, 22వ తేదీ పెండింగ్ క్లియరెన్స్ లపై కమిషనర్ కు మెయిల్ పంపటం, 23వ తేదీ నుండి సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ ఇ -సంజీవని కాల్స్ ను నిలిపివేయటం, 24వ తేదీ నుండి ఆన్ లైన్లో నీటి నాణ్యతా పరీక్షలను నిలిపివేయటం, 27 వ తేదీ నుండి ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ సెంటర్(ఁఃఊచిఅ) పోర్టల్ లో రోజువారి నివేదికల అప్డేషన్ నిలిపివేయటం, 28 వ తేదీ నుండి ఎంఎల్ హెచ్చ్ పి లో మందుల జారీ వివరాల నమోదు నిలిపివేత, 30వ తేదీ నుండి అధికారిక వాట్సప్, టెలిగ్రామ్ గ్రూపుల నుండి నిష్క్రమణ, డిసెంబర్ 1వ తేదీ నుండి ఁఃఊచిఅ యాప్ లో నివేదికల నమోదు నిలిపివేత, 2 వ తేదీ నుండి హెల్త్ మేళా ఎంట్రీల నిలిపివేత, 4వ తేదీ నుండి వేతన బకాయిలు, అద్దెల చెల్లింపులు, విద్యుత్ బకాయిల కోసం కలెక్టర్ల స్పందన కార్యక్రమం ద్వారా వినతి పత్రాల అందచేత, 8వ తేదీన అన్ని డిఎంహెచ్ఓ కార్యలయాల ముందు శాంతియుత నిరసన ప్రదర్శనలు, 12వ తేదీన కమీషనర్ కు సామూహిక వినతిపత్రం అందచేత, 13వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ లో ధర్నా వంటి కార్యక్రమాల్ని చేపట్టేందుకు నిర్యయించారన్నారు.

## బీజేపీ కాన్వాయ్ పై బీఆర్ఎస్,ఎంఐఎం దాడి

**నిర్మల్** నిర్మల్ జిల్లా కేంద్రంలోని వైయస్సార్ నగర్ కాలనీలో బిజెపి ఎన్నికల ప్రచారం సందర్భంగా మంగలవారం ఉదయం ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ అభ్యర్థి ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రచారానికి వచ్చిన సందర్భంగా బిజెపి కాన్వాయ్ పై బి.ఆర్.ఎస్ ఎంఐఎం వర్గాలు రాళ్లు, కర్రలతో దాడి చేసాయి. టీఆర్ఎస్ నాయకుడు మున్సిపల్ వైస్ ఛైర్మన్ సాజిద్ అహ్మద్ తన అనుచరులతో కలిసి బిజెపి నాయకులు, కార్యకర్తలపై రాళ్లు, కర్రలతో దాడికి దిగాడు. ఘటనలో నలుగురు బిజెపి కార్యకర్తలకు గాయాలు అయ్యాయి. పరస్పరం ముష్టిఘాతలకు బిఆర్ఎస్ బిజెపి కార్యకర్తలు దిగారు. దాంతో పోలీసు లు భారీ సంఖ్యలో మోహరించారు. వైయస్సార్ కాలనీలో పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య బిజెపి ఎన్నికల ప్రచారం కొనసాగింది..

## హటకేశ్వరంలో భక్తులకు అన్నప్రసాదం వితరణ



**శ్రీశైలం** కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ కాళీ వారాహి త్రిశక్తి పీఠం గురువు అయిన బ్రహ్మశ్రీ నవీన్ శర్మ పర్యవేక్షణలో వారి శిష్యబృందం శ్రీశైలం జ్యోతిర్లింగక్షేత్రం లోని హటకేశ్వరంలో భక్తులకు అన్నప్రసాదం వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సాధువులు,భక్తులు వచ్చి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా శిష్యబృందం మాట్లాడుతూ తాము చేపట్టిన అన్నప్రసాద కార్యక్రమం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి,గురువు అనుగ్రహంతో అశేష ఆదరణ లభించడం చాలా ఆనందదాయకం గా ఉందన్నారు మరియు శ్రీ లలిత పీఠం వారి సహకారంతో ఈ కార్యక్రమం విజయవతంగా పూర్తి చేయగలిగాము అని శిష్యబృందం సభ్యులు తెలియజేశారు.

## మహాత్మా జ్యోతిబా పూలే అందరికీ ఆదర్శప్రాయుడు

మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా కర్నూలు నగరంలోని బిర్లా గేట్ వద్ద వున్న మహాత్మా జ్యోతిబా పూలే గారి విగ్రహానికి కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ సామాన్య జీవితంతో అసాధారణంగా కృషి చేసిన మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. సమాన హక్కుల కొరకు, అట్టడుగు జాతుల విద్యాభివృద్ధి కోసం సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకొని వచ్చారన్నారు. ఆడపిల్లలకు చదువు అవసరం అని ఆనాడే పాఠశాలలను నెలకొల్పిన మహనీయులు జ్యోతిబాపూలే అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ జ్యోతిబా పూలే స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని అన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబా పూలే అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే అందరికీ ఆదర్శప్రాయం అని, ప్రభుత్వ ఆధ్వర్యంలో మహానుభావులు జ్యోతిబా పూలేను స్మరించుకుంటూన్నామన్నారు. బడుగు బలహీన వర్గాల వారు ఎలా నడుచుకోవాలని దిశ నిర్దేశం చేసిన మహానుభావులు పూలే అన్నారు. సమాజంలో కుల, మత విభేదాలు లేకుండా లింగ విభేదాలు లేకుండా మనిషిని మనిషి ఏ విధంగా గౌరవించాలి అనేది విద్యతోనే సాధ్యమవుతుందని అనే సమాచారాన్ని మనకు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటలక్ష్మి, ఏఈఓ జాకీర్ హుస్సేన్, మరియు కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ పార్టీ

**- మానాజిపేట గ్రామం లో ముమ్మరంగా ప్రచారం...**

**- బీఆర్ఎస్ నాయకులు జూపల్లి యాదగిరి రావు..**



**నాగర్ కర్నూల్** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం అచ్చంపేట నియోజక వర్గంలో నీ లింగాల మండల పరిధిలోని మనాజిపేట గ్రామంలో జూపల్లి యాదగిరి రావు ఆధ్వర్యం లో ముమ్మరంగా బీ ఆర్ ఎస్ ప్రచారం చేపట్టారు. ఇంటి ఇంటి కి తిరిగి కార్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. 10 స,, కాలం లో కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. గువ్వల బాలరాజు ఎమ్మెల్యే అచ్చంపేట నియోజక వర్గంలో అనేక పనులు మంజూరు చేసి అభివృద్ధి జరిపారని అన్నారు. కాంగ్రెస్ మాయమాటలు ఎవరు నమ్మకుడదనీ బీ ఆర్ ఎస్ ప్రభుత్వం వస్తేనే మళ్ళీ మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కారు గుర్తుకే ఓటేద్దాం, ప్రజలకు సంక్షేమాన్ని అందించే ప్రభుత్వాన్ని గెలిపిద్దాం అని, మరోసారి రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ని, అచ్చంపేటలో గువ్వల బాలరాజు ని గెలిపించాలని అభ్యర్థించారు. అంతకుముందు గ్రామానికి వచ్చిన జూపల్లి యాదగిరి రావు, గ్రామ ప్రజానీకం పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఎంపీటీసీ తైలి ప్రసాద్, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులుశ్రీనివాసులు,రఘుపతి, బీఆర్ఎస్ అరుణ్ కుమార్, మల్లేష్, రవి,నర్సింహా. ముత్యాలు, బలేశ్వరమ్మ, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## జూపల్లి గెలుపు కొరకై రంగంలో దిగిన చింతలపల్లి తనయుడు చింతలపల్లి సుమన్ రావు



**నాగర్ కర్నూల్** పెద్దకొత్తపల్లి మండలం ముష్టివల్లి, చంద్రకల్ గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావు కుమారుడు చింతలపల్లి సుమన్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు జూపల్లి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. కెసిఆర్ అహంకారం పై కొల్లాపూర్ ప్రజలు విజయం సాధించే రోజు వచ్చింది అని నియోజకవర్గ ప్రజలు అందరు కంకణబద్దులై కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకుందామని తెలియజేశారు. కొల్లాపూర్ ప్రజలు అమ్ముడు పోయే అణిముత్యాల ను ఎప్పటికీ నమ్మరు అని కాబట్టి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి బీ ఆర్ ఎస్ పార్టీనీ చిత్తుగా ఓడించాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర ́మంలో పెద్దకొత్తపల్లి మండల ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మండల మరియు ఆయా గ్రామాల ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## అచ్చంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ ను గెలిపించాలి

**- గ్రామాలలో ప్రచారం ముమ్మరం...**



**నాగర్ కర్నూల్** అచ్చంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వల్లభపుర్, మనజిపెట్, రాంపూర్, గ్రామల లో కాంగ్రెస్ పార్టీ ప్రాచరం ముమ్మరంగా చేశారు. గ్రామం లో ముమ్మరంగా ప్రచారం లో భాగంగా డాన్సు లతో, అంగరంగ వైభవంగా వాడ వాడ ల లో కాంగ్రెస్ పార్టీ ప్రచ్చారం చేశారు. మహిళలు,యవకులు, నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లొ కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ భగవంత్, ఉప్ప సర్పంచ్ ధర్మ రెడ్డి, మాజీ ఉప్ప సర్పంచ్ కళ కారుడు లింగస్వమి, వీరారావు, ప్రభాకర్, తిరుపతయ్య , కురుమయ్, యాదగిరి, చంద్రయ్య, తది తరులు పాల్గొన్నారు.

## మంత్రి తలసాని ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

**హైదరాబాద్** మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం నాడు పద్మారావు నగర్ లో బీఆర్ఎస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. తరువాత బైక్ ర్యాలీని ప్రారంభించారు.

ఓపెన్ టాప్ వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీలో ముందుకు కొనసాగారు. ప్రచారానికి చివరిరోజు కావడంతో భారీ ర్యాలీ మంత్రి నిర్వహించారు. ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## చివరి రోజు మంచిరెడ్డి భారీ ప్రచారం

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడ గ్రామంలో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే మంచిరెడ్డికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో రోడ్ షో నిర్వహిస్తూ నియోజకవర్గంలో జరిగిన అభివద్ధిని వివరించి మరోసారి ఓట్లు అడుగుతున్నారు. బి ఆర్ ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కిషన్ రెడ్డి కోరారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,చేసిన అభివృద్ధి కార్యక్రమాలే బి ఆర్ ఎస్ ను తప్పకుండా గెలుపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయంగా లబ్ధిపొందాలని కొన్ని పార్టీలు అసత్యాలను ప్రచారం చేస్తూ ఓట్ల కోసమే గ్రామలలోకి వస్తున్నారని, అలాంటి వారిని నమ్మొద్దని తెలిపారు.

## రాష్ట్రస్థాయి 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్

**- నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**- శాస్త్ర సాంకేతిక మండలి మెంబెర్ సెక్రటరీ డా. వై. అపర్ణ.**

**విజయవాడ :** రాష్ట్ర స్థాయి 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ - 2023 ఈ నెల 29, 30వ తేదీలలో కె.ఎల్. యూనివర్సిటీలో నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి (అప్ కాస్ట్) మెంబెర్ సెక్రటరీ డా. వై. అపర్ణ తెలిపారు. విజయవాడ భవానీపురం లోని అప్ కాస్ట్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర స్థాయి 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా అపర్ణ మాట్లాడుతూ పిల్లలు హేతుబద్ధంగా ఉండటానికి పరిశోధనలు అర్థం చేసుకోవడానికి పరిసరాలలోని స్థానిక సమస్యలను పరిష్కరించడానికి, పరిష్కారాలను వెతకడానికి శాస్త్రీయ పద్ధతులను వర్తింప చేయడానికి బాలల సైన్స్ కాంగ్రెస్ ఒక వేదికగా ఉపయోగపడుతుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ అనుమతితో రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. గుంటూరు జిల్లా వడ్డేశ్వరం లోని కె.ఎల్. డీమ్డ్ టూ బి యూనివర్సిటీలో ఈ నెల 29, 30వ తేదీలలో నిర్వహించే 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ లో రాష్ట్ర నలుమూలల నుండి బాల శాస్త్ర వేత్తలు, గైడ్స్, ఎస్కార్ట్ టీచర్ లు, జిల్లా కో ఆర్డినేటర్లు, జిల్లా అకడమిక్ కో ఆర్డినేటర్ లతో సహా మొత్తం 500 మంది పాల్గొంటున్నారని ఆమె తెలిపారు. విచారణ - ఆధారిత అభ్యాస కార్యక్రమాలు ప్రతీ సంవత్సరం ఒక నిర్దిష్ట ఫోకల్ థీమ్ పై నిర్వహించబడుతుందని దీనిలో భాగంగా ' లోకల్ ఫర్ గ్లోబల్ ' అనే ప్రాథమిక సూత్రం పై నిర్ణయించబడుతుందన్నారు. కోవిడ్ మహమ్మారి అనంతరం వచ్చిన పరిస్థితుల్లో మానవ శ్రేయస్సు, జీవ వైవిధ్య పరిరక్షణ మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో దాని నిబద్ధతను పరిగణలోనికి తీసుకుంటారన్నారు. విద్యార్థులకు అవగాహన కొరకు 5 ఉప అంశాలుగా విభజించామన్నారు. (1) మీ పర్యావరణ వ్యవస్థను గురించి తెలుసుకోవడం (2) ఆరోగ్యం - పోషణ మరియు సంక్షేమం పెంపొందించడం (3) పర్యావరణ వ్యవస్థ ఆరోగ్యం కోసం సామజిక మరియు సాంస్కృతిక పద్ధతులు (4) స్వీయ - విశ్వాసం కోసం పర్యావరణ వ్యవస్థ ఆధారిత విధానం (5) పర్యావరణ వ్యవస్థ మరియు ఆరోగ్యం కోసం సాంకేతిక ఆవిష్కరణ. జిల్లా స్థాయిలో బాల శాస్త్రవేత్తలచే 4000 వేల ప్రాజెక్ట్ లను తయారు చేసి ప్రదర్శించారని తుదిగా 26 జిల్లాల నుండి 182 ప్రాజెక్ట్ లను ఈ రాష్ట్ర స్థాయి ఈవెంట్ లో ప్రదర్శన కోసం ఎంపిక చేయబడ్డాయని తెలిపారు. మన రాష్ట్ర కోటా ప్రకారం 17 ప్రాజెక్ట్ లను జాతీయ స్థాయిలో పాల్గొనే ఈవెంట్ కు ఎంపిక చేయబడతామని ప్రతీ జిల్లా నుండి ఒక ప్రాజెక్ట్ ను ఎంపిక చేసి కెవిఆర్ సైంటిఫిక్ సొసైటీ వారి ఎవాల్యూయేషన్ కోసం పంపడం జరుగుతుందన్నారు. గత సంవత్సరం 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ విన్నర్ గా ఎంపికైన ఎస్. లావణ్యను గుర్తు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉన్నదని, అలాగే మంచి ప్రతిభతో ం ? గ్రేడ్ సాధించిన జి. దర్శితను కూడా అభినందిస్తున్నామన్నారు. రాష్ట్ర స్థాయి 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ - 2023లో రాష్ట్ర ఇంధన, పర్యావరణ, అడవులు, శాస్త్ర సాంకేతిక, గనులు భూగర్భ వనరుల శాఖా మాత్యులు పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్నారని రాష్ట్ర విద్యా శాఖామాత్యులు బొత్స సత్యనారాయణ, రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు, మంగళగిరి శాసనసభ్యులు శ్రీ ఆళ్ళ రామకృష్ణారెడ్డి, రాష్ట్ర పర్యావరణ, అడవులు శాఖా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, విద్యాశాఖా ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, విద్యా శాఖా కమిషనర్ ఎస్. సురేష్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి మెంబెర్ సెక్రటరీ డా. వై. అపర్ణ తెలిపారు.

## చంద్రబాబు బెయిల్ రద్దు కేసు

**- విచారణ డిసెంబర్ 8 కి వాయిదా**

**న్యూ ఢిల్లీ** చంద్రబాబు బెయిల్ రద్దు కోరుతూ సుప్రీంలో సీఐడీ వేసిన పిటిషన్పై విచారణ మంగళవారం జరిగింది. చంద్రబాబుకు హైకోర్టు ఇచ్చిన బెయిల్ను సవాల్ చేస్తూ సీఐడీ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

డిసెంబర్ 8 లోపు కౌంటర్ దాఖలు చేయాలని చంద్రబాబుకు కోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను డిసెంబర్ 11 కు ధర్మాసనం వాయిదా వేసింది. తదుపరి విచారణ వరకు కేసు వివరాలు ఎక్కడా మాట్లాడవద్దని ఆదేశించింది. అయితే, ర్యాలీలు, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనవచ్చని సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చింది. సీఐడీ పిటిషన్పై విచారణ డిసెంబర్ 8కి వాయిదా వేసింది.

## సైలంట్ మోడ్‌లో మైకులు

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచార ఘట్టానికి మంగళవారం సాయంత్రం తెరపడింది. పోలింగ్కు 48 గంటల ముందే ప్రచారాన్ని ముగించాలని ఎన్నికల నిబంధనలు వున్న విషయం తెలిసిందే.తో రాష్ట్రంలోని 106 నియోజకవర్గాల్లో మంగ ళవారం సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగిసింది. మరో 13 నియోజకవర్గాల్లో ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా సాయంత్రం 4 గంటలకే ప్రచారం ముగిసింది

# బన్నీతో కలసి నటించాలని ఉంది

## – మనసులో మాట బయటపెట్టిన కృతిసనన్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కృతి సనన్ ఈ ఏడాది 'ఆదిపురుష్' మూవీ తో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. బాలీవుడ్ దర్శకుడు ఓం రౌత్ దర్శకత్వంలో రామాయణం ఆధారంగా తెరకెక్కిన సినిమా ఫ్లాప్ అయినా ఇందులో సీత పాత్రలో కృతి సనన్ నటన ఆడియన్స్ ని ఎంతగానో ఆకట్టుకుంది. ఇక ఇటీవల ఈ ఏడాది ఉత్తమ నటిగా నేషనల్ అవార్డు అందుకొని అందరి దృష్టిని ఆకర్షించింది. ఇదే వేడుకలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో కలిసి కృతి సనన్ దిగిన ఫోటో అప్పట్లో నెట్టింట తెగ వైరల్ గా మారింది. అదే సమయంలో తనకు బన్నీతో కలిసి నటించాలని ఉందని కూడా చెప్పింది. తాజాగా ఇదే విషయంపై మరోసారి స్పందిస్తూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది కృతి సనన్. 'అల్లు అర్జున్‌ను మొదటిసారి జాతీయ అవార్డుల వేడుకలో ప్రత్యక్షంగా చూశాను. అప్పుడు మేమిద్దరం ఎన్నో విషయాలు మాట్లాడుకున్నాం. ఆయన అద్భుతమైన నటుడు. తన నటనకి నేను అభిమానిని. చాలా తెలివైన వ్యక్తి. బన్నీతో కలిసి పనిచేసే క్షణం కోసం ఎంతో ఆసక్తి ఎదురు చూస్తున్నా. ఎవరైనా దర్శకుడు మా ఇద్దరితో సినిమా తీయాలని ఆశిస్తున్నా. ఇది త్వరగా జరగాలని కోరుకుంటున్నా' అంటూ మరోసారి తన మనసులో కోరికను బయట పెట్టింది కృతి సనన్. బన్నీతో కలిసి నటించాలని ఉందని ఈ హీరోయిన్ చెప్పడం ఇది మొదటిసారి కాదు. తనకు నేషనల్ అవార్డు వచ్చిన సందర్భంగా అభినందిస్తూ బన్నీ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టగా దానికి ఆమె స్పందిస్తూ.. 'మీతో కలిసి నటించాలని ఉంది' అంటూ రిప్లై ఇచ్చింది. అలా సందర్భం వచ్చిన ప్రతిసారి బన్నీతో కలిసి నటించాలని ఉందని చెప్పడం ఫ్యాన్స్ ని ఎంతగానో ఆకట్టుకుంటుంది. దీంతో కృతి సనన్ కామెంట్స్‌కి ఏకీభవిస్తూ ఫ్యాన్స్ సైతం మీకు కచ్చితంగా బన్నీతో నటించే ఛాన్స్ వస్తుందంటూ సోషల్ మీడియా వేదికగా తమ ఆశాభావాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఇదిలా ఉంటే కృతి సనన్ ఈమధ్య నిర్మాతగా మారిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాను నిర్మాతగా తీస్తున్న ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ.. 'మహిళా ప్రాధాన్యం ఉన్న సినిమాలను తీయాలనుకుంటున్నాను. ప్రస్తుతం నిర్మిస్తున్న 'దో పత్తి' అనే సినిమా సవాళ్లతో కూడుకుంది. ఇంత గొప్ప ప్రాజెక్ట్ కి నిర్మాతగా వ్యవహరించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నా' అని చెప్పుకొచ్చింది కృతి సనన్.

# లేడీస్ టైలర్ జంటతో షష్టిపూర్తి



## – గోదావరి పరిసరాల్లో చిత్రీకరణ

రూపేష్ కథానాయకుడిగా నిర్మిస్తున్న సినిమా 'షష్టిపూర్తి'లో రాజేంద్ర ప్రసాద్, అర్చన ప్రధాన పాత్రధారులుగా నటిస్తున్నారు. క్లాసిక్ ఫిల్మ్ 'లేడీస్ టైలర్' విడుదలైన 37 ఏళ్ళ తర్వాత వాళ్ళిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది. ఆకాంక్ష సింగ్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రాన్ని పవన్ ప్రభ దర్శకత్వంలో రూపేష్ చౌదరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ 80 శాతం పూర్తి అయినట్లుగా మేకర్స్ తెలిపారు. తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి చేతుల మీదుగా ఈ సినిమా ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్ విడుదల అనంతరం అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. లుక్ చాలా బావుందని, దర్శకుడు పవన్ ప్రభకు ఇది తొలి చిత్రమైనప్పటికీ చక్కగా డిజైన్ చేశారని, సినిమా ఘన విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ.. పిల్లలు ఎవరైనా తమ తల్లిదండ్రుల పెళ్లి చూడలేరు. షష్టిపూర్తి ద్వారా ఆ లోటు తీర్చుకునే అవకాశాన్ని భగవంతుడు కల్పించాడు. ఆ నేపథ్యంలో రూపొందుతున్న చిత్రమిది. కొంత టాకీ, ఇంపార్టెరట్ యాక్షన్ సీన్ ఒకటి బ్యాలెన్స్ ఉంది. ఆ యాక్షన్ సీన్ కోసం మా హీరో రూపేష్ స్పెషల్ ట్రైనింగ్ తీసుకుంటు న్నారు. 'లేడీస్ టైలర్' తర్వాత రాజేంద్ర ప్రసాద్ , అర్చన కలిసి నటిస్తున్న చిత్రమిది. వారిద్దరూ ఇందులో అందరినీ ఆశ్చర్యపరుస్తారు. ఓ రెట్రో ఎపిసోడ్ కూడా వాళ్లపై తీశాం. వాళ్ళిద్దరూ 30 ఏళ్ళ క్రితం ఎలా ఉండేవారో ఆ సీన్‌లో అలా ఉంటారు. యానాం సమీపంలోని తాతపూడిలో తీశాం. సినిమాలో మొత్తం 80 లొకేషన్లు ఉన్నాయి. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో ఎక్కువ శాతం చిత్రీకరణ జరిగింది. గోదావరి హృదయాన్ని, అక్కడ అందాన్ని ఆవిష్కరించే ప్రాంతాల్లో చిత్రీకరణ చేశాం. సినిమాలో ఐదు పాటలు ఉన్నాయి. ఒక పాటను రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్ వేసి చిత్రీకరించాం. మిగతా పాటలను గోదావరి ప్రాంతంలో తీశాం. సినిమాలో మంచి మ్యూజికల్ జర్నీ ఉంటుంది. అందుకని, ఇసైజ్ఞాని ఇళయరాజా గారిని తీసుకున్నాం. బలమైన భావోద్వేగాలను ఆవిష్కరించడానికి ఆయన అయితే న్యాయం చేస్తారని మా నమ్మకం అని



# రష్మిక ప్రధాన పాత్రలో ది గర్ల్ ఫ్రెండ్

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించబోతోన్న చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించి ప్రకటన వచ్చింది. అనౌన్స్‌మెంటే ఈ సినిమాపై సినీ ప్రియుల్లో ఆసక్తిని కలిగించింది. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించనున్న ఈ చిత్రాన్ని 'చి.ల.సౌ, మన్మథుడు 2' చిత్రాలతో ప్రతిభ గల దర్శకుడిగా పేరు తెచ్చుతున్న రాహుల్ రవీంద్రన్ తెరకెక్కిస్తున్నారు. విద్య కొప్పినీడి, ధీరజ్ మొగిలినేని నిర్మాతలు. ఈ సినిమా తాజాగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా హైదరాబాద్‌లో లాంఛనంగా ఈ సినిమాని మేకర్స్ ప్రారంభించారు. చిత్ర ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ నివ్వగా, డైరెక్టర్ మారుతి కెమెరా స్విచ్చాన్ చేశారు. 'బేబి' సినిమాతో సంచలనాన్ని క్రియేట్ చేసిన డైరెక్టర్ సాయి రాజేష్ ఫస్ట్ షాట్‌కు దర్శకత్వం వహించారు. వైవిధ్యమైన ప్రేమ కథతో తెరకెక్కనున్న ఈ సినిమా త్వరలోనే రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది. మేకర్స్ ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. ప్రజంట్ ట్రెండ్‌కి కావాల్సిన అన్ని అంశాలతో ఈ సినిమా తెరకెక్కుతోందని, సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని తెలిపారు.

# అన్ని భాషల్లోనూ వరుస చిత్రాలు



## – పలు చిత్రాలతో బిజీగా నటి రాశీఖన్నా

రాశీఖన్నా.. భాషతో సంబంధం లేకుండా వచ్చిన అవకాశాల్ని అందుకుంటూ కథానాయికగా కొనసాగు తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు హిందీ చిత్రాలు, రెండు తమిళ చిత్రాలు ఉన్నాయి. అయితే తెలుగు తెరపై కనిపించి రెండేళ్లు కావొస్తుంది. ఈ నెల 30న ఆమె పుట్టినరోజు సందర్భంగా ఇన్ స్టాగ్రామ్ వేదికగా అభిమానులు, సన్నిహితులతో సరదాగా ముచ్చటించింది. 'తెలుగు సినిమా ఎప్పుడూ' అంటూ రాశీఖన్నాపై ప్రశ్నల వర్షం కురిపించారు అభిమానులు. 'ప్రస్తుతం నాలుగు చిత్రాలతో బిజీగా ఉన్నా. తెలుగుకు సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే చెబుతా' అని సమాధానమిచ్చింది రాశీఖన్నా. ప్రస్తుతం ఆమె విక్రమ్ మాస్సేకి జోడీగా 'టీఎంఈ'లో నటిస్తోంది. ఇటీవల ఈ సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ఈ సందర్భంగా చిత్రీకరణ అనుభవం, దర్శకుడు, సహనటులు ప్రోత్సహించిన తీరును వివరిస్తూ సోమవారం తన ఇన్ స్టాగ్రామ్‌లో ఓ ఉద్వేగభరితమైన పోస్టును పెట్టింది. దర్శకుడు, హీరోలతో కలిసి ఉన్న ఓ ఫొటోను ముక్కలైన హృదయం ఎమోజీని జోడించి పోస్ట్ చేసింది. నా హృదయానికి ఎంతో దగ్గరైన 'టీఎంఈ' చిత్ర షూటింగ్ పూర్తైంది. ఇందులో నాది విచిత్రమైన పాత్ర. ఊహకందని మలుపు లుండే ఓ అందమైన పాత్ర. కెమెరా ముందుకొచ్చినప్పుడు, ఆ పాత్రలో లీనమైనప్పుడు నా నరాలు లాగేసేవి. నాలో తుఫాను చెలరేగేది. కొన్ని సందర్భాల్లో మానసికంగా ఆ ప్రభావం నుంచి తేరుకోలేక పోయేదాన్ని. అంత బలంగా, ప్రభావితంగా ఉంటుందా పాత్ర. ఆ సమయంలో విక్రమ్ నాకు అండగా ఉన్నాడు. నటనలతో మెలకువలు చెప్పాడు. దర్శకుడైతే ప్రతి దశలో, ప్రతి సన్నివేశంలో నన్ను పాత్రలోకి పరకాయప్రవేశం చేసేలా చూశారు. ఈ ఉద్విగ్నత అనుభవాలను మీతో పంచుకోకుండా ఉండలేకపోతున్నా. ఇలాంటి భావన కలగడం ఇదే మొదటిసారి అని అన్నారు. ప్రస్తుతం రాశీఖన్నా తమిళంలో ఆరణ్మనై-4, మేథావి, హిందీలో యోధ, టీఎంఈ చిత్రాలతో బిజీగా ఉంది. మరో పక్క ఈ నెల 30న రాశీఖన్నా పుట్టినరోజు సందర్భంగా అడ్వాన్స్ శుభాకాంక్షలు చెబుతున్నారు అభిమానులు.

# కాంతారా ప్రీక్వెల్‌లో ప్రముఖ నటులు

'కాంతార' సినిమాతో టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగా నిలిచాడు కన్నడ యాక్టర్ రిషబ్ శెట్టి. ఈ టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ తెరకెక్కించిన కాంతార బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. కాగా ఇప్పుడు రిషబ్ శెట్టి దర్శకత్వంలో కాంతార ప్రీక్వెల్?గా వస్తుంది 'కాంతార చాప్టర్ -1. కాంతార చాప్టర్ 1 ఫస్ట్ లుక్‌తోపాటు టీజర్ కూడా విడుదల చేసింది. కాంతారను మించిన విజువల్స్ బాక్సాఫీస్ వద్ద మోత మోగించడం ఖాయమని టీజర్‌తో క్లారిటీ ఇచ్చేశాడు రిషబ్ శెట్టి.తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్స్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ చిత్రంలో వివిధ ఇండస్ట్రీల నుంచి 15 మంది పాపులర్ యాక్టర్లు కనిపించబోతున్నారన్న వార్త ఇప్పుడు మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్‌కు లోను చేస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌కు ఏ మాత్రం తగ్గకుండా ఉండేలా టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్, మాలీవుడ్ నుంచి 15 మంది యాక్టర్లను తీసుకోబోతున్నారట. ఒకవేళ ఇదే నిజమైతే కాంతార చాప్టర్ 1 ఘనవిజయం సాధించడం ఖాయమైపోయినట్టేనంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. ప్రస్తుతానికి ఇది గాసిప్ మాత్రమే అయినా ఈ వార్తను మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు సినీ జనాలు. తొలిపార్టును రూ.16 కోట్లలోపే తెరకెక్కించిన రిషబ్ శెట్టి.. ప్రీక్వెల్ కోసం రూ.120 కోట్ల భారీ బడ్జెట్‌ను ఎ÷-లాన్ చేస్తున్నట్టు సమాచారం. రిషబ్ శెట్టి టీం ఒక్క ప్రీ ప్రొడక్షన్ కోసమే రూ.20 కోట్లు ఖర్చు చేసినట్లు జోరుగా టాక్ నడుస్తోంది. హొళంబలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజనీష్ లోకనాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు.

## గ్రేటర్ హైదరాబాద్‌లో అనూహ్యంగా

# పుంజుకున్న కాంగ్రెస్

- సనత్ నగర్, అంబర్ పేట, ఖైరతాబాద్, నాంపల్లిలో హస్తం
- గోషామహల్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, కంటోన్మెంట్‌లోనూ హవా
- బలమైన అభ్యర్థులకు భారీగా ఓట్లు పడే అవకాశం

**ఖైరతాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా పుంజుకుంది. ఈ మేరకు జంట నగరాల్లో హస్తం పాగా వేసేందుకు సన్నద్ధమైంది. అధికార బీఆర్ఎస్, బలమైన బీజేపీతో సిటీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు హోరాహోరీగా తలపడనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే సనత్ నగర్, అంబర్ పేట, ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానాలను కాంగ్రెస్ ఎగరేసుకుపోనున్నట్లు ఓటర్లలో స్పష్టమైన వైఖరి కనిపిస్తోంది. మరోవైపు సికింద్రాబాద్, కంటోన్మెంట్, గోషామహల్, నాంపల్లి, మల్కాజిగిరి స్థానాల్లోనూ హస్తం కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి బలమైన గాలి వీస్తోంది. దీంతో గ్రేటర్ పరిధిలోని దాదాపు 15 సీట్లల్లో కాంగ్రెస్ 6 నుంచి 7 సీట్లల్లో పాగా వేసేందుకు రెడీ అవుతోంది.

### రాష్ట్రంలోనూ కాంగ్రెస్ గాలి వీస్తోంది..

10 ఏళ్లు అధికారం అనుభవించిన అధికార బీఆర్ఎస్ పార్టీకి ప్రజా వ్యతిరేకత ఎదురవుతోంది. రెండు దఫాలుగా ప్రజలు ఈ పార్టీకి అధికారం కట్టబెట్టారు. ఈసారి తెలంగాణ ప్రజలు, మార్పు కోరుకుంటున్నట్లు కనబడుతోంది. ఈ మేరకు ఎక్కడా చూసినా, ఏ ఓటర్ ను కదిలించినా, మిర్చి బండి, కిరాణం, హెయిల్ సెల్యూన్, లాండ్రీ షాప్, మటన్ షాప్, బిర్యానీ సెంటర్, హోటల్స్, విద్యాసంస్థలు, ఆటో డ్రైవర్లు, కార్మికులు ఎవరూ చూసినా మార్పు కావాలని అంటున్నారు. దీంతో తెలంగాణలో ఓటర్లు మార్పు కోరుకుంటూ అధికార బీఆర్ఎస్ పార్టీని గద్దె దించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుకు బలమైన సంకేతాలు వెలువడుతున్నాయి.

### 10 ఏళ్ల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్..

2014 నుంచి 2018 వరకు తొలి దఫా, మరోవైపు 2018 నుంచి 2023 వరకు రెండో దఫా జరిగిన ఎన్నికల్లో రెండు సార్లు గులాబీ పార్టీ అధికారంలోకి వచ్చింది. దీంతో తెలంగాణ ప్రభుత్వంలో కేసీఆర్ దాదాపుగా 10 ఏళ్లు ముఖ్యమంత్రిగా పాలనను పూర్తి చేసుకుంటున్నారు. దీంతో ఈసారి ప్రజలు ముఖ్యమంత్రి, ప్రభుత్వ మార్పును కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు నిర్ణయించుకున్నట్లు ఓటర్ అభిప్రాయం స్పష్టం అవుతోంది.

# వైన్ షాపుల్లో సరుకంతా ఖాళీ

## - ముందుగానే మందుబాబుల జాగ్రత్త




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికల దెబ్బకు రాష్ట్రంలోని మద్యం షాపులన్నీ ఖాళీ అయ్యాయి. 30న పోలింగ్ కారణంగా 28వతేదీన మంగళవారం ప్రచారం ముగిసే గడువు అయినందున సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ ముగిసేంత వరకూ రాష్ట్రంలోని అన్ని మద్యం దుకాణాలు మూసివేయాల్సి ఉంటుంది. ఈ కారణంగా మందుబాబులు రిజర్వ్ సరుకు కొనేందుకు పోటీపడ్డారు. దొరికిన మద్యాన్ని దొరికినట్లుగా కొనేసుకున్నారు. క్వార్టర్ బాటిళ్లు, చీప్ లిక్కర్ 90 బాటిళ్లు కూడా స్టాక్ మొత్తం అయిపోయేంతగా అమ్మేశాయి. దీనికి తోడు రాజయ నాయకులు సైతం పెద్ద మొత్తంలో కార్యకర్తలకు మద్యం సరఫరా చేయడానికి కొనుగోలు చేయడంతో దాదాపు అన్ని దుకాణాలు సోమవారం రాత్రికే ఖాళీగా కనిపించాయి. ఆదివారం ఒక్క రోజే పది లక్షల రూపాయలకుపైగా అమ్మకాలు జరిగాయని దుకాణదారులు చెబుతున్నారు. సోమవారం అది కూడా దాటిపోయి ఉంటుందని అంటున్నారు. మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ ముగిసే 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం దుకాణాలు క్లోజ్ కానున్నాయి. వైన్స్, బార్లు మూసివేయాలని ఇప్పటికే ఎన్నికల అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్‌కు రెండ్రోజల మందు నుంచే మద్యం దుకాణాలు మూసివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆదేశాలు ఉల్లంఘించి మద్యం దుకాణాలు తెరిస్తే లైసెన్స్‌లు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రచార గడువు ముగిసిన వెంటనే మద్యం దుకాణాలకు కూడా సీల్ వేయనున్నారు. సాయంత్రమే అబ్కారీ అధికారులు మద్యం దుకాణాల దగ్గర పరిశీలించారు. ఇప్పటి వరకు ఉన్న స్టాక్ వివరాలను నమోదు చేసుకుంటున్నారు. ఎన్నికల కారణంగా దుకాణాల్లో అక్రమంగా మద్యం తరలిస్తారనే సమాచారంతో దుకాణాల్లో నిల్వలను రికార్డు చేసుకుని తాళం వేసేందుకు సిద్ధమవుతున్నారు. మళ్లీ కౌంటింగ్ రోజున కూడా మద్యం దుకాణాలకు సెలవు ప్రకటించనున్నారు. సాధారణంగా మద్యం డిమాండ్ ఎన్నికల సమయంలో ఎక్కువగా ఉంటుంది. రాజకీయ పార్టీలు తమ పార్టీ కార్యకర్తలకు ప్రతీ రోజూ మద్యం ఇవ్వడాన్ని మెనూలో పెట్టుకంటాయి. అందుకే విపరీతంగా అమ్మకాలు జరుపుతాయి. సాధారణంగా మద్యం అలవాటు ఉన్న మందుబాబు ప్రతీ రోజూ దుకాణానికి వెళ్లి కొనుగోలు చేసుకుంటారు. ఫుల్ బాటిళ్లు కొనుగోలు చేసే వాళ్లు తక్కువ. ఇలా రెండు, మూడు రోజులు సెలవులు వస్తే ఫుల్ బాటిల్స్ కొనుగోలు చేస్తూంటారు.

# గెలిస్తే విజయ్ యాత్రతో వస్తా లేకుంటే శవయాత్ర

## - బీఆర్ఎస్ అభ్యర్థి ఎమోషనల్ స్పీచ్



**హుజురాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఎన్నికల ప్రచారం చివరి రోజు కావటంతో అభ్యర్థులు తమ చివరి అస్త్రాలను ప్రయోగించారు. ఓటర్లను తమవైపు తిప్పుకుని గెలిచేందుకు రకరకాల ప్రయత్నాలు చేసారు. ఈ క్రమంలోనే హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో దిగుతున్న పాడి కౌశిక్ రెడ్డి చివరి రోజు తన భార్య, కూతురుతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. " మీకు దండం పెడతా ఒక్క ఛాన్స్ ఇవ్వండి నాకు ఓటేసి నన్ను గెలిపించండి నేను చేయాల్సిన ప్రచారం చేసిన ఇక సాదుకుంటరో, సంపుకుంటరో మీ ఇష్టం నన్ను, నా భార్య, నా బిడ్డను సాదుకుంటారో ఓడించి ఉరేసుకొమ్మంటారో మీ చేతుల్లోనే ఉంది. ఓట్లేసి గెలిపిస్తే విజయ యాత్రకు నేను వస్తా లేకపోతే డిసెంబర్ నాలుగో తారీఖు నాడు నా శవయాత్రకు మీరు రండి." అంటూ కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కౌశిక్ రెడ్డి ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతుండగా ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బరిలోకి దిగుతున్న విషయం తెలిసిందే. కాగా ప్రచారంలో తన భార్యాబిడ్డలతో నిర్విరామంగా ప్రచారం నిర్వహించిన కౌశిక్ రెడ్డి చివరి రోజు సంచనల కామెంట్లు చేయటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కౌశిక్ రెడ్డి తరపున తన కూతురు శ్రీనిక చేసిన ప్రచారం అందరి దృష్టిని ఆకర్షించింది. హుజూరాబాద్‌లో కేసీఆర్ చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగించిన శ్రీనిక.. తన తండ్రిని గెలిపించాలని తన తండ్రిని గెలిపిస్తే హుజూరాబాద్‌కు 2000 వేల కోట్లు తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానంటూ హామీ ఇవ్వటం వైరల్ కూడా అయ్యింది. అయితే హుజూరాబాద్ నుంచి బీజేపీ తరపున ఈటల రాజేందర్ బరిలో ఉండటం గమనార్హం. మొన్న జరిగిన ఉపఎన్నికల్లోనూ ఈటల రాజేందర్ మీద పోటీ చేసి కౌశిక్ రెడ్డి ఓడిపోయారు. కాగా ఇప్పుడు మరోసారి బరిలో దిగి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

# కౌశిక్ బ్లాక్ మెయిల్ రాజకీయాలు

## - ఈటెల



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్):** బీఆర్ఎస్ నేతలు బ్లాక్ మెయిల్ చేస్తే ఓట్లు రావని హుజురాబాద్ బీజేపీ అభ్యర్థి, మాజీమంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం నాడు బీజేపీ కార్యాలయంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ...'నన్ను గెలిపించుకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని ఒకడు బ్లాక్ మెయిల్ చేస్తుండు. బ్లాక్ మెయిల్ చేస్తే ఓట్లు రావు బిడ్డా. ప్రశాంతంగా ఉన్న హుజూరాబాద్ గడ్డను బ్లాక్ మెయిల్‌కు వాడటం మంచిది కాదు. రాజకీయాలను ఇంతగా దిగజార్చడం చూస్తే బాధగా ఉంది. కేసీఆర్ రెండేళ్లు నన్ను రాసి రంపాన పెట్టాడు. కేసీఆర్‌ను బొంద పెట్టడమే అంతిమ లక్ష్యం అని ఈటల రాజేందర్ చెప్పారు.

# కాంగ్రెస్‌పై నమ్మకం పోయింది

## - ఎమ్మెల్సీ కవిత



**నిజామాబాద్ (ప్రశ్న న్యూస్)** అభ్యర్థులు బాండ్ పేపర్లు రాసిస్తున్నారంటే కాంగ్రెస్ పై ప్రజలకు నమ్మకం పోయిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మంగళవారం ఆమె నిజామాబాద్ లో మీడియాతో మాట్లాడారు. కర్ణాటకలో మహిళలకు ఇంత వరకు 2 వేలు ఇవ్వలేదు. యువజన భృతి అమలుకావడం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ వస్తే కర్ణాటక పరిస్థితులే వుంటాయని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో నిరుద్యోగం ఎక్కువ. కాంగ్రెస్ కేవలం 5 మెడికల్ కాలేజీలు తెస్తే, కేసీఆర్ పాలనలో 24 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామని ఆమె అన్నారు.

## దొరల తెలంగాణ కావాలో...

# ప్రజల తెలంగాణ కావాలో

### - జహీరాబాద్ సభలో కాంగ్రెస్ నేత ప్రియాంక



**సంగారెడ్డి (ప్రశ్న న్యూస్):** దొరల తెలంగాణ కావాలో... ప్రజల తెలంగాణ కావాలో తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక అన్నారు. దేశంలో ఫామ్ హౌస్‌లో ఉండి పాలించే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని విమర్శించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఓవైసీ పోటీ చేస్తారని.. తెలంగాణలో అన్నిచోట్ల ఎందుకు పోటీ చేయరని ప్రశ్నించారు. జిల్లాలోని జహీరాబాద్‌లో పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్‌కు మద్దతుగా నిర్వహించిన కాంగ్రెస్ రోడ్ షోలో అగ్రనేత ప్రియాంక గాంధీ పాల్గొన్నారు. ఈ రోడ్‌షోకు భారీగా కార్యకర్తలు తరలివచ్చారు. జహీరాబాద్‌లో కార్నర్ మీటింగ్‌లో ప్రియాంక ప్రసంగించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి పాటకు ప్రియాంక గాంధీ స్టెప్పులేసి అందరినీ ఉత్సాహపరిచారు. అక్రమాలతో దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ధనిక పార్టీలుగా మారాయన్నారు. రూ.16 వేల కోట్లతో విమానాలు, అదాని రుణాలు మాఫీ చేసే మోడీకి పేదల రుణాల మాఫీ గుర్తుకు రాదని విమర్శించారు. కరోనా సమయంలో దేశ ప్రజలు అల్లాడితే మోడీ ఆదుకోవడంలో విఫలం అయ్యారన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు అమలు చేస్తామని అన్నారు. రెండు లక్షల వరకు ఏకకాలంలో రైతుల రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ 24 గంటలు పనిచేస్తుందన్నారు. సీఎం కేసీఆర్‌కు బై బై చెప్పే సమయం ఆసన్నం అయిందని ప్రియాంక గాంధీ వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణలో

# కాంగ్రెస్ తుఫాన్

- సర్వశక్తులు ఒడ్డి జనం గెలిపిస్తరు - ఆరు గ్యారెంటీలను అమలు చేస్తం
- మీతో నాది కుటుంబ సంబంధం - మల్కాజిగిరి రోడ్ షోలో రాహుల్ గాంధీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. గత రెండు నెలలుగా దద్దరిల్లిన మైకులు మూగబోయాయి. ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. ముందు 13 నియోజకవర్గాల్లో ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా 4 గంటలకే ప్రచారం ముగిసింది. ఆ నియోజకవర్గాల్లో సిర్పూర్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వరావుపేట, భద్రాచలం నియోజకవర్గాలు ఉన్నాయి. ఇక్కడ సాయంత్రం 4 గంటలకు ప్రచారం ముగిసిందని ఎన్నికల కమిషన్ ప్రకటించింది. మిగతా నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగిసింది. నవంబరు 30 అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. అన్ని నియోజకవర్గాల్లో ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 3 న కౌంటింగ్ జరిగి ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి. తెలంగాణలో సుమారు రెండు నెలలుగా హోరెత్తించిన మైకులు ఒక్కసారిగా మూగబోయాయి. ప్రచారానికి తెర పడింది. నేతలందరూ చివరి నిమిషం వరకూ సర్వశక్తులను ఒడ్డి ప్రచారం చేశారు. గల్లీలన్నీ ప్రచార రథాలతో, పార్టీల పాటలతో, నేతల ప్రసంగాలతో మారుమోగిపోగా.. ప్రచారం సమయం గంటలతో ముగిసిపోవటంతో.. ఒక్కసారిగా ప్రశాంతంగా మారిపోయాయి. పల్లెలు, పట్టణాల్లోని వాతావరణమంతా.. ఎడతెరపిలేకుండా కురిసిన జోరు వాన వెలిస్తే ఎలా ఉంటుందో అలా మారిపోయింది. ఇక ప్రచారానికి తెరపడటంతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పర్వం కీలక ఘట్టానికి చేరుకుంది. నవంబర్ 30న జరుగనున్న పోలింగ్ కోసం ప్రతి ఒక్కరూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. పోలింగ్ నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం చేశారు. మరిన్ని ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఎన్నికలు ముగిసే వరకు పోలింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. అయిదుగురు మించి ఎక్కడైనా గుమిగూడితే చర్యలు తీసుకుంటారు. ఎన్నికలు ముగిసే వరకు వైన్ షాపులు, బార్లు మూసి ఉంచుతారు. లిక్కర్ అమ్మకాలపై నిషేధం విధించారు. 3 రోజుల పాటు మద్యం అమ్మకాలపై ఆంక్షలు ఉంటాయి. పోలింగ్ ముంగిట ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు జరుగుతుంటాయి కాబట్టి పోలీసులు డేగ కన్ను వేస్తారు. ఎన్నికల ఊరేగింపులు, ర్యాలీలు, సినిమాలు, టీవీల ద్వారా ప్రచారం నిర్వహించడం నిషిద్ధం. మొబైల్స్ ద్వారా ఎన్నికల సందేశాలను పంపించడం, ఒపీనియన్ సర్వేలు వెల్లడించడం నిషిద్ధం. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే రెండేళ్ల జైలు శిక్ష లేదా భారీ జరిమానా లేదా రెండు విధించే అవకాశం ఉంటుంది. అధికార ప్రతిపక్ష పార్టీలు ఈ నెల రోజులు జోరుగా ప్రచారం నిర్వహించాయి. బీఆర్ఎస్ పార్టీ అధినేత స్టార్ క్యాంపెయినర్‌గా రాష్ట్రమంతా కాళ్లకు చక్రాలు కట్టుకుని తిరిగినట్టుగానే చుట్టేశారు. రోజుకు నాలుగు సభల్లో పాల్గొంటూ.. గులాబీ జెండాను ఒంటి చేత్తో ప్రచారం చేశారు. ఆయన తర్వాత కేటీఆర్, హరీశ్ రావు కూడా రాష్ట్రమంతా తిరుగుతూ.. తమదైన మాటకారితనంతో.. ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేశారు. రెండు దఫాలుగా బీఆర్ఎస్ సర్కారు చేసిన పని తీరును చెప్తూ ప్రతిపక్షాలపై విమర్శలు సంధిస్తూ.. మూడో సారి అధికారంలోకి వచ్చేందుకు గట్టిగానే ప్రయత్నించారు. ఇక బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కూడా గట్టిగానే కృషి చేశాయి. రాష్ట్రంలోని ముఖ్య నేతలతో పాటు ఢిల్లీ అగ్రనేతలంతా తెలంగాణకు క్యూ కట్టారు. బీజేపీ తరపున... ప్రధాని మోదీ దగ్గరి నుంచి మొదలుపెడితే కేంద్ర మంత్రులు, మిగతా రాష్ట్రాల సీఎంలు రాష్ట్రమంతా తిరుగుతూ.. కమలం పార్టీ ఎత్తుకున్న బీసీ మంత్రాన్ని గట్టిగానే పఠించారు. ఇక హస్తం నేతలు కూడా ఢిల్లీ నుంచే కాకుండా పక్క రాష్ట్రమైన కర్ణాటక నుంచి కూడా పెద్ద ఎత్తున క్యూ కట్టారు. రాహుల్, ప్రియాంకతో పాటు డీకే శివకుమార్ జోరుగా ప్రచారం చేశారు. మొత్తంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల తూటారు, విమర్శలు ప్రతివిమర్శలు, సవాళ్లు ప్రతిసవాళ్లతో పోటాపోటీగా ప్రచారం రసవత్తరంగా సాగింది. అయితే.. ఈ రాష్ట్రంలో పోటీ మాత్రం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యలోనే గట్టిగా నెలకొననున్నట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు అంతా బాగానే ఉంది కానీ.. ఇన్ని రోజులు ఒక లెక్క ఈ రెండు రోజులు ఒక లెక్క అన్నట్టుగా పరిస్థితులు ఉండనున్నాయి. ఇప్పటి నుంచి పోలింగ్ పూర్తయ్యేవరకు సమీకరణాలు వేరేలా ఉంటాయి. ఇప్పటివరకు పోటాపోటీగా ప్రచారాలు జరిపి ఓటర్లను ఆకర్షించేందుకు కృషి చేసిన రాజకీయ పార్టీలు.. ఇప్పుడు వారిని ప్రసన్నం చేసుకునేందుకు వాళ్ల దగ్గరున్న చివరి అస్త్రాలను ప్రయోగించనున్నాయి. నగదు, మద్యం, గిఫ్టులు.. ఇలా రకరకాల తాయిలాలను గుట్టుచప్పుడు కాకుండా నేతలు సమర్పించుకోనున్నారు.

నిఘా కంటికి ఏమాత్రం కనిపించకుండా.. చాటుగా లక్ష్మీదేవి చేతులు మారుతూ.. నేతల తలరాతను రాత్రికి రాత్రే మార్చే అవకాశం ఉంది. అయితే.. నగదు, మద్యం ప్రవాహాన్ని అరికట్టేందుకు పోలీసులు పకడ్బంధీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడికక్కడ తనిఖీలు చేస్తూ.. ప్రత్యేక నిఘా పెట్టారు. అయినప్పటికీ.. చాప కింద నీరుగా.. పంపకాల కార్యక్రమం నడుస్తూనే ఉంటుంది. వాళ్లు వీళ్ల మీద, వీళ్లు వాళ్ల మీద ఆరోపణలు చేసుకుంటూ.. మొత్తానికి చేరాల్సింది చేరాల్సిన చోటికి చేర్చే ప్రయత్నాలు మాత్రం గట్టిగానే చేసే అవకాశం ఉంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588